ANDHRA JYOTI, VIJAYAWADA. Regd, No. H 543

ఉదయం ★★★

Telephone 74343

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా రు.పై.	పోస్టుద్వారా రు.
ఒక మాసానికి	5-50	6-25
మూడు మాసాలకు	16-50	18-25
ఆరు మాసాలకు	32-25	36-50
సంవత్సరానికి	64-50	73-00

సర్క్యులేషన్ మేనేజర్,

ఆంధ్రజ్యోతి, పో.బా. నెం. 334, విజయవాడ-10

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక
★
మీ కుటుంబానికి ఉత్తమ కాలక్షేప సాధనం
వారం వారం తప్పక చదవండి
★
వెల : 50 పైసలు

సంపుటి 12 :: సంచిక 306 | విజయవాడ, మే 9, 1972 మంగళవారం | 6 పేజీలు 18 పైసలు

శ్రీ సంజీవయ్య స్మృతికి పార్లమెంటు శ్రద్ధాంజలి

"జాతి జీవితాకాశంనుంచి ఒక ఉజ్వల తార రాలిపోయిం"దని కాంగ్రెస్ ప్రెసిడెంట్‌కు అన్ని పక్షాల జోహార్లు

"అపరాహ్ణవేళ అస్తమించిన అర్కు"డని ప్రధాని ప్రభృతుల నివాళులు

సంతాపసూచకంగా ఉభయసభల వాయిదా

న్యూఢిల్లీ, మే 8—

నిన్న రాత్రి హృద్రోగంతో ఆకస్మికంగా మరణించిన అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్యకు పార్లమెంటు ఉభయ సభలు నేడు శ్రద్ధాంజలి ఘటించి, ఆయన సేవలకు నివాళులర్పించిన అనంతరం ఎట్టి కార్యక్రమం చర్చకు తీసుకోకుండా సంతాప సూచకంగా వాయిదాపడినాయి.

వాయిదా పడడానికి ముందు ఉభయ సభల సభ్యులు నాయకుని స్మృత్యర్థ్యం ఒక నిమిషంపేపు మౌనం పాటించారు.

లోకసభలో ప్రధాన మంత్రి, స్పీకర్, అన్ని పక్షాల నాయకులు మనిషిగా, నాయకునిగా శ్రీ సంజీవయ్య విశిష్ట గుణాలకు నివాళులర్పించారు.

కేవలం వ్యక్తిత్వానికి అంకితమైన పేదా తత్పరతతో రాజకీయ నాయకుడుగా ఉన్నత స్థాయికి వచ్చిన వ్యక్తి శ్రీ సంజీవయ్య అని వారు నివాళులర్పించారు.

రాజ్యసభ సభ్యుడైన శ్రీ సంజీవయ్యకు రాజ్యసభ సభాధ్యక్షుడు శ్రీ పాఠక్ మాట్లాడుతూ శ్రీ సంజీవయ్య ఎంతో మంచివ్యక్తి అని, పాడుస్వభావి అని అన్నారు.

లోకసభలో స్పీకర్ శ్రీ ధిల్లాన్ మాట్లాడుతూ శ్రీ సంజీవయ్య గొప్ప దేశభక్తుడని, బలమైన విశ్వాసాలు కలవారని అన్నారు.

"మిట్ట మధ్యాహ్నం అస్తమించిన సూర్యుడు"

ప్రతిపక్షం కాంగ్రెసు నాయకుడు శ్రీ ఎస్. ఎస్. మిశ్రా మాట్లాడుతూ సంజీవయ్యతో తన సన్నిహిత పరిచయం గురించి గుర్తు చేశారు.

శ్రీ సంజీవయ్య అకాల మరణం, మిట్ట మధ్యాహ్నం పూట సూర్యుడు అస్తమించినట్లు"గా వుందని శ్రీ మిశ్రా వర్ణించారు. పీడిత వర్గాలకు ప్రియతమ నాయకుడాయన అన్నారు.

జనసంఘ్ సభ్యుడు శ్రీ రామచంద్ర వాడ్డే మాట్లాడుతూ, మొత్తం దేశం అట్టి మూర్తి ఆకస్మిక మృతివల్ల భరించలేదని." ఆయన దేశభక్తుడు అన్నారు

ఎస్. ఎస్. పి. నాయకుడు శ్రీ దండవతే మాట్లాడుతూ, శ్రీ సంజీవయ్య మృతి ఒక దేశంలో చిత్రమైన పరిణామ దశకు ప్రతీక అని, అసమానత్వం, అన్యాయం మూర్తీభవించిన సమాజంలో జన్మించిన సంజీవయ్య ఆకస్మిక, సాంఘిక సమానత్వంకొరకు పోరాటం ప్రారంభమైన సమయంలో మరణించారని అన్నారు.

శ్రీ సంజీవయ్యకు నివాళులర్పించిన వారిలో శ్రీయుతులు త్రిదిప్ చౌధరి, ఇస్మాయిల్ సయీద్ పెండేకంటి వెంకట సుబ్బయ్య వున్నారు.

రాజ్యసభ నేడు, పార్లమెంటు వాయిదా పడిన సమయంలో మరణించిన మాజీ సభ్యుడు డాక్టర్ పి.వి. కానేకూడా నివాళులర్పించింది.

• శ్రీ కావే సుప్రసిద్ధ పండితుడని చైర్మన్ పాఠక్ అన్నారు.

లోక్‌సభలో ప్రధాని ప్రకటన

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి లోకసభలో మాట్లాడుతూ, అనేక నెలలుగా అస్వస్థులై వున్నప్పటికీ శ్రీ సంజీవయ్య ఎప్పుడు అల్లాడినంగా కనిపిస్తూ వుండేవారని అన్నారు. దేశం ఆయన సేవలెన్నో అందుకోవలసిన ఈ సమయంలో కథి ఆయనను బలిగొన్నది" అన్నారు. ఆయన జాతి జీవితంలో ఉజ్వల మైన తార అని అన్నారు.

ప్రస్తుత కాంగ్రెసు అణగారిపోయిన పరిస్థితి నెందిన శ్రీ సంజీవయ్య దేశ రాజకీయ జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవడం— ఆయన ప్రతిభకు నిదర్శనమని అమె అన్నారు.

ఆయన 30-40 సంవత్సరాల మధ్య వయస్సులో వున్నప్పుడే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయ్యారని, తరువాత సుప్రసిద్ధ కాంగ్రెసు అధ్యక్షపదవి స్వీకరించారని శ్రీమతి గాంధి పేర్కొన్నారు

కేంద్ర ప్రభుత్వంలో మంత్రిగా వున్నారు. అందరిమిలా, పార్లమెంటు సభ్యులుగా, పార్టీకి నాయకత్వం వహించడానికి మరొక పారి ముందుకు వచ్చారని శ్రీమతి గాంధి అన్నారు

చిత్తశుద్ధి వ్యక్తిత్వం కలవ్యక్తి శ్రీ సంజీవయ్య అన్నారు అదనికి లాభాలు కలిగిన వారు, మౌలికమైన విలువలకు కట్టుబడిన వారు, ముందుచూపుగల మనిషి అని శ్రీమతి గాంధి అభివర్ణించారు.

తను నమ్మిన సిద్ధాంతాల విషయంలో రాజీపడే మనిషి కాదు శ్రీ సంజీవయ్య అని అమె అన్నారు.

"మన సమాజం ఎదుర్కొంటున్న అతి చిక్కు సమస్యలవల్ల తీవ్ర ఆందోళన, సంగీత సాహిత్యాలవల్ల ఆనందం, ఈ రెండు తోడించుకున్న సమున్నతమనిషి ఆయన. మంచి వక్త. తెలుగులో పదసంపదతో మోహితుల చేయగల వక్త" అని అమె అన్నారు.

"నమ్రతకు మారు పేరు"

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఇంద్రజిత్ గుప్తా మాట్లాడుతూ, ఉన్నత స్థానానికి వచ్చిన తరువాత కూడా, నమ్రత కోల్పోని కొద్ది మంది నాయకులలో శ్రీ సంజీవయ్య ఒకరని అన్నారు. సామాన్య మానవులకు, పేదవారికి ఆయన మృతి తీరలేని లోటు అని అన్నారు. ఆయనంటే తనకెంతో పాసుభూతి అన్నారు శ్రీ గుప్తా.

శ్రీ పెండేకంటి వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాజకీయ రంగానికి శ్రీ సంజీవయ్య సేవలను ప్రత్యేకించి పేర్కొని, కొనియాడారు.

నిరాడంబరతకు, చిత్తశుద్ధికి ఆయన పెట్టింది పేరని శ్రీ వెంకట సుబ్బయ్య వర్ణించారు.

హైదరాబాద్‌లో శ్రీ సుబ్రహ్మణ్యం

న్యూఢిల్లి, మే 8— రేపు హైదరాబాద్‌లో జరుగనున్న శ్రీ సంజీవయ్య అంత్యక్రియలకు కేంద్ర మంత్రివర్గం తరపున ప్రణాళిక శాఖ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం పాల్గొంటారు.

ఆంధ్ర ప్రదేశ్ పర్యటనానంతరం శ్రీ సుబ్రహ్మణ్యం ఇక్కడకు నేడు రావలసి వుంది. కాని అంత్యక్రియలలో కేంద్రం తరపున పాల్గొనేందుకు హైదరాబాద్‌లో వుండిపోవలసిందిగా శ్రీ సుబ్రహ్మణ్యంకు కేంద్రం కోరింది.

ఢిల్లీలో శ్రీ సంజీవయ్యకు నాయకుల శ్రద్ధాంజలి

అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షునికి పలువురు ప్రముఖుల నివాళులు

న్యూఢిల్లి, మే 8—

నిన్న ఇక్కడ ఆకస్మికంగా మృతిచెందిన అఖిలభారత కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీ దామోదరం సంజీవయ్యకు, ఆయన స్వగృహానికి వెళ్ళి నేడు పలువురు నాయకులు, చెక్కుమంది ప్రముఖులు శ్రద్ధాంజలి ఘటించారు.

శ్రద్ధాంజలి ఘటించిన అనేక మంది ప్రముఖులలో ఉపరాష్ట్రపతి శ్రీ పాఠక్, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్, పాత కాంగ్రెస్ నాయకులు శ్రీ రామసుభగ్ సింగ్, మహావీరత్యాగి వున్నారు.

మాజీ ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయి, దక్షిణ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్, గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా, అంతర్ మంత్రి రాష్ట్రపతి శ్రీ సంజీవయ్య భౌతికకాయానికి శ్రద్ధాంజలి ఘటించారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ నేటి ఉదయం బొంబాయినుంచి ఇక్కడికి చేరుకున్న వెంటనే శ్రీ సంజీవయ్య వుంటున్న జంతర్‌మంతర్ రోడ్, నం. 2 ఇంటికి వెళ్ళి శ్రద్ధాంజలి ఘటించారు.

నాయకు మృతిపట్ల గాఢ సంతాపం వ్యక్తంచేసి, శ్రద్ధాంజలి ఘటించిన ఇతర ప్రముఖులలో శ్రీయుతులు శంకర్ దయాళ్ శర్మ, జ్ఞానీ జైల్ సింగ్, రాష్ట్ర ఢిల్లీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్ ఎస్. ఎస్. మిశ్రా, పెక్కుమంది పార్లమెంటు సభ్యులు, పెద్దలు పాటు కొన్ని సభ్యులు వున్నారు.

ఈ రోజు ఉదయం సంజీవయ్య ఇంటికి వెళ్ళి నాయకులకి శ్రద్ధాంజలి ఘటించిన మొదటి మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్.

ప్రధాని ఇందిర సంతాపం

శ్రీ సంజీవయ్య ఆకస్మిక మరణంవార్త విని దిగ్భ్రాంతి చెందానని ప్రధాని శ్రీమతి

(మిగతా 4 వ పేజీలో)

శ్రీ సంజీవయ్య ప్రజా జీవితంలో ప్రవేశించిన తీరు

న్యూఢిల్లి, మే 8— కాంగ్రెసు అధ్యక్షులైన శ్రీ దామోదరం సంజీవయ్య ప్రజా జీవితం కి దాదాపు దూరదృష్టిగానే అడుగుపెట్టారు.

కొద్దిపాటి క్రితం శ్రీ సంజీవయ్య స్వయంగా ఏ. టి. ఐ. విలేకరికి ఇలా చెప్పారు:

నేను (శ్రీ సంజీవయ్య) లా పరీక్ష పాసైన తర్వాత 1950 సంవత్సరాలలో ఉద్యోగాన్వేషణ నిమిత్తం మద్రాసు నగరానికి వెళ్ళిన్న, ఎం. సి. ఎల్ లో జరిపేస్తున్నాను.

ఉద్యోగంకోసం ప్రయత్నిస్తున్న సందర్భంలో నేను కలుసుకొన్న ఒక నాయకుడు నేను చెంచు అజ్ఞాత దగ్గరకు వెళ్ళగా రాత్కాలికపు పార్లమెంటు సభ్యుడు పెదువలసిందిగా ఆయన నన్ను కోరాడు.

శ్రీ వేమూల వీరయ్య అధ్యక్షతన మద్రాసు మంత్రివర్గంలో ఆంధ్ర హరిజన మంత్రిగా వుండేవారు. ఆయన ఆ రాష్ట్ర శాసనసభ్యులు మాత్రమేకాక ఉద్యోగులు సంఘానికి కూడా నాయకత్వం వుండేది. ఆయన 28 వ తేదీన మరణించారు. ఆయన అంత్యక్రియలకు రాగానే శ్రీ మద్రాసు సెన్సెస్ అధికారి అయిన శ్రీ కృష్ణారావు నన్ను అడిగి నన్ను రాయమని చెప్పడంతో నేను రాయడం జరిగింది. ఆయన పూనలం కొద్ది సభ్యులు ఎన్నుకొనడానికి ఉపయోగిస్తున్న జనరల్ పద్ధతులు నేను రాయవలసి వచ్చింది. దేశమంతా ఎలాగో ఎన్నికలు జరిపేటప్పుడు పాటించే పద్ధతులు నేను రాశాను.

ఆ సమయంలో శ్రీ కుమారస్వామి రెడ్డి, శ్రీ సంజీవయ్య పోరాటం చేసి ప్రత్యేక విమానంలో వచ్చారు.

ఇద్దరూ శ్రీ ఇందిరాగాంధీ, ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు రాష్ట్రపతులు. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మహావ్యక్తి ఇస్తాయిన్. కార్యదర్శి శ్రీ పి. చక్రపాణి పత్రికాధ్యక్షులు. ప్రముఖులు తిరిగి ప్రత్యేక విమానంలో శ్రీ సంజీవయ్య భౌతికకాయానికి శ్రద్ధాంజలి ఘటించారు.

సరిగా సాయంత్రం 5.15 కి విమానం భౌతికకాయాన్ని తెచ్చిన ప్రత్యేక విమానం విమానాశ్రయంలో దిగింది.

అప్పటికే విమానాశ్రయం నిండా ప్రజలు గుమిగూడి "సంజీవయ్య అమర్ రహే" అన్న నినాదాలతో ప్రాంగణం మారుమ్రోగింది.

అంతకు ముందు ఢిల్లీ నుంచి వచ్చిన మరో విమానంలో దిగిన కొడుకు శ్రీయుత శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య విమా

మిగతా 2 వ పేజీలో

"దేశభక్తుడు, పరిపాలనాదక్షుడు"

శ్రీ సంజీవయ్య స్మృతికి గవర్నరు, ముఖ్యమంత్రి, ఇతర నాయకుల నివాళి

హైదరాబాద్, మే 8—

శ్రీ సంజీవయ్య ఆకస్మిక మృతివల్ల దేశానికి పెద నష్టం కలిగిందని, ఆంధ్రప్రదేశ్‌కు తీరని లోటు ఏర్పడిందని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు తమ సంతాప సందేశంలో తెలియజేశారు.

గత రాత్రి శ్రీ సంజీవయ్య మృతి చెందారన్న వార్త తెలియగానే రాష్ట్రంలో విషాద ఛాయాలు అలుముకొన్నాయి, ఈ వార్త తెలియజేసినప్పుడు ఆయన మిత్రులు, కాంగ్రెసు నాయకులు నమ్మడానికి సిద్ధం కాలేదు.

శ్రీ సంజీవయ్య మరణవార్త తనకు దిగ్భ్రాంతి కలిగించిందని, తాను ఎంతో విచారిస్తున్నానని ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావు తమ సందేశంలో తెలియజేశారు.

"మన గొప్ప నాయకులలో ఒకరైన శ్రీ సంజీవయ్య ఇంక మనకు లేరు. కొంత కాలంగా ఆయన అస్వస్థతతో ఉన్నప్పటికి ఇంత ఆకస్మికంగా ఆయన చనిపోతారని ఎవరూ భావించలేదు. గొప్ప భవిష్యత్తుగల అటువంటి వ్యక్తి ఇంత చిన్న వయస్సులో చనిపోవడం వల్ల దేశానికి ఎంత నష్టం సంభవించింది.

శ్రీ సంజీవయ్య ప్రజాభిమానాన్ని చూరగొన్న వ్యక్తి. సంస్కృతి కలిగిన వ్యక్తి, మంచి వక్త, రచయిత. దేశానికి ఆయన చేసిన సేవలు ఎల్లప్పుడూ గుర్తుంటాయి, ఆయన మృతివల్ల రాష్ట్రానికి తీరని లోటు ఏర్పడింది" అని శ్రీ నరసింహారావు తమ సందేశంలో తెలియజేశారు.

"గొప్ప దేశభక్తుడు"

శ్రీ సంజీవయ్య మృతివల్ల దేశం గొప్ప దేశభక్తుడు, సరిపాలనా దక్షుడు, సంస్కృతిని కార్యదక్షుని కోల్పోయిందని గవర్నర్ శ్రీ ఖందూభాయ్ దేశాయ్ తమ సంతాప సందేశంలో తెలియజేశారు.

శ్రీ సంజీవయ్య మరణ వార్తవిని తాను దిగ్భ్రాంతి చెందానని, ఎంతో విచారిస్తానని ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ తమ సందేశంలో తెలియజేశారు.

శ్రీ హయగ్రీవాచారి సంతాపం

శ్రీ సంజీవయ్య మృతి చెందారన్న వార్తవిని తాను ఎంతో విచారించానని, దేశభక్తుడు, సరిపాలనా దక్షుడు, సంస్కృతిని కార్యదక్షుని కోల్పోయిందని గవర్నర్ శ్రీ ఖందూభాయ్ దేశాయ్ తమ సంతాప సందేశంలో తెలియజేశారు.

శ్రీ సంజీవయ్య మరణ వార్తవిని తాను దిగ్భ్రాంతి చెందానని, ఎంతో విచారిస్తానని ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ తమ సందేశంలో తెలియజేశారు.

శ్రీ హయగ్రీవాచారి సంతాపం

శ్రీ సంజీవయ్య మృతి చెందారన్న వార్తవిని తాను ఎంతో విచారించానని, దేశభక్తుడు, సరిపాలనా దక్షుడు, సంస్కృతిని కార్యదక్షుని కోల్పోయిందని గవర్నర్ శ్రీ ఖందూభాయ్ దేశాయ్ తమ సంతాప సందేశంలో తెలియజేశారు.

శ్రీ సంజీవయ్య మరణ వార్తవిని తాను దిగ్భ్రాంతి చెందానని, ఎంతో విచారిస్తానని ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ తమ సందేశంలో తెలియజేశారు.

శ్రీ సంజీవయ్య మృతివల్ల రాష్ట్రానికి తీరని లోటు ఏర్పడిందని శ్రీ నరసింహారావు తమ సందేశంలో తెలియజేశారు.

"గొప్ప దేశభక్తుడు"

శ్రీ సంజీవయ్య మృతివల్ల దేశం గొప్ప దేశభక్తుడు, సరిపాలనా దక్షుడు, సంస్కృతిని కార్యదక్షుని కోల్పోయిందని గవర్నర్ శ్రీ ఖందూభాయ్ దేశాయ్ తమ సంతాప సందేశంలో తెలియజేశారు.

శ్రీ సంజీవయ్య మరణ వార్తవిని తాను దిగ్భ్రాంతి చెందానని, ఎంతో విచారిస్తానని ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ తమ సందేశంలో తెలియజేశారు.

శ్రీ సంజీవయ్య మృతివల్ల రాష్ట్రానికి తీరని లోటు ఏర్పడిందని శ్రీ నరసింహారావు తమ సందేశంలో తెలియజేశారు.

శ్రీ సంజీవయ్యకు ఢిల్లీ తుది వీడ్కోలు

న్యూఢిల్లి, మే 8— నిన్న రాత్రి ఇక్కడ ఆకస్మికంగా మరణించిన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య భౌతిక కాయాన్ని నేటి మధ్యాహ్నం ఇక్కడినుంచి ప్రత్యేక విమానం హైదరాబాద్‌కు తీసుకువెళ్ళింది.

విమానాశ్రయం వద్ద ప్రముఖులు నివాళులర్పించే గడియలు శ్రీమతి కృష్ణవేణి సంజీవయ్యను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి చేయి పట్టుకుని విమానం వద్దకు తీసుకువెళ్ళారు.

శ్రీ సంజీవయ్య దత్తపుత్రిక కుమారి మణాలి కూడా ఇదే విమానంలో బయలుదేరింది.

విమానంలో శ్రీ సంజీవయ్య భౌతిక కాయం వెంట పౌరవిమానయాన శాఖ మంత్రి శ్రీ కరణ్‌సింగ్, ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శులు డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ, జగజీవన్ యాదవ్, హెచ్ఆర్ అన్సారీ కూడా వెళ్ళారు.

విమానాశ్రయానికి వచ్చి తమ నాయకునికి కడపటి శ్రద్ధాంజలి ఘటించిన వారిలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, ఆమె సీనియర్ క్యాబినెట్ సహచరులు దేవరాజ్, జగ్‌జీవన్‌రామ్, స్వర్ణసింగ్, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి సి. సి. షేథి, పంజాబ్ ముఖ్యమంత్రి జైల్‌సింగ్‌లు వున్నారు.

జంతర్‌మంతర్ నుంచి ఊరేగింపు

అంతకుముందు శ్రీ సంజీవయ్య భౌతిక కాయాన్ని జంతర్‌మంతర్‌లోని ఆయన ఇంటివద్దనుంచి ఊరేగింపుతో విమానాశ్రయానికి తీసుకువచ్చారు. ఈ ఊరేగింపులో ప్రధాని ప్రభృతులు పాల్గొన్నారు.

మార్గ మధ్యంలో ఊరేగింపును ఎ.ఐ.సి.సి. కార్యాలయానికి తరలించారు, అక్కడ పార్టీ ప్రధాన కార్యదర్శులు, కార్యాలయం సిబ్బంది నాయకుని పట్ల తమ శ్రద్ధాంజలి ఘటించారు. భౌతిక కాయంపై ప్రధాని ఇందిర, సీనియర్ మంత్రులు పుష్పమాలలు వుంచారు.

తమ నాయకుని మృతికి సంతాప సూచకంగా ఎ. ఐ. సి. సి. కార్యాలయం నేడు మూసివేశారు. పార్టీ జెండాను అవనతం చేశారు.

పార్టీ కార్యకర్తలు నల్లబ్యాడ్జీలు ధరించి. నాయకుని భౌతికకాయం వున్న పుష్పమాలాలంకృతమైన శకటం ముందుకు సాగుతుండగా "రామ్‌ధున్" పాడారు.

భౌతికకాయంతో ముందుకు సాగుతున్న శకటంలో ఢిల్లీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్ శ్రీ రాధారమణ్, ఢిల్లీ పి. సి. సి. తరపున డాక్టర్ హెచ్ఆర్ అన్సారీ కూర్చున్నారు.

సంజీవయ్య భౌతికకాయం వుంచిన జంతర్‌మంతర్ రోడ్డులో ఇంటి వద్దకు ఈ రోజు ఉదయంనుంచి జనం వస్తూనే వున్నారు.

పార్టీ కార్యదర్శులలో ఒకరైన శ్రీ యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ, పార్టీ నాయకుని కడసారిగా దర్శించి, శ్రద్ధాంజలి ఘటించేందుకు ఆంధ్రలోని పెక్కుచోట్లనుంచి హైదరాబాద్‌కు వస్తున్నందున, అంత్యక్రియలు ఈ రోజు సాయంత్రం కాక, రేపు ఉదయానికి వాయిదా వేయాలని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు కోరిక వెలిబుచ్చారని తెలిపారు.

అయన మృతివల్ల ఆంధ్రప్రదేశ్ కేగాకుండా దేశం మొత్తానికి తీవ్ర నష్టమని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి తమ సంతాప సందేశంలో తెలియజేశారు. దేశంలో విశిష్టవ్యక్తులైన మాదిరులు జరుగుతున్న సమయంలో శ్రీ సంజీవయ్య వంటి వ్యక్తి దివంగతుడవడం దురదృష్టమని ఆయన అన్నారు. ఈ వార్త తెలియగానే శ్రీ హయగ్రీవాచారి తన విజయవాడ కార్యక్రమాన్ని రద్దుచేసుకొన్నారు.

శ్రీ లచ్చన్న సంతాపం

చీరాల, మే 8— శ్రీ సంజీవయ్య ఆకస్మిక మరణవార్త తనను దిగ్భ్రాంతి కలిగించిందని రాష్ట్ర స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ గొట్టి లచ్చన్న తమ సంతాప సందేశంలో తెలియజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బలహీన వర్గాలవల్ల ప్రత్యేక శ్రద్ధవహిస్తున్న సమయంలో శ్రీ సంజీవయ్య చనిపోవడం దేశానికి తీరనిలోటు అన్నారు.

"శ్రీ సంజీవయ్య అమర్ రహే"

ప్రియతమ నాయకుని భౌతికకాయాన్ని హైదరాబాద్ తీసుకొచ్చినప్పుడు వేలాదిప్రజలశ్రద్ధాంజలి

నేడే ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మే 8—

"దామోదరం సంజీవయ్య అమర్ రహే" అన్న నినాదాలు మిన్నుముట్టగా శోకతప్త హృదయాలతో వేలాది ప్రజలు అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యకు వేగంపేట విమానాశ్రయంలోనే నేడు శ్రద్ధాంజలి ఘటించారు.

ఆ భౌతికకాయానికి అంత్యక్రియలు రేపు ఉదయం జరుగుతాయి.

అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య ఆకస్మిక మరణ వార్త విని హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలలోని ప్రజలు దిగ్భ్రాంతి చెందారు. ఉదయం వార్తలు వినడానికి రేడియోలపద్ద ప్రజలు గుమిగూడారు. నగరంలో ప్రతి ఒక్కరూ ఆయన మరణవార్తను గురించే చెప్పుకొంటున్నారు.

శ్రీ సంజీవయ్య భౌతిక కాయానికి రేపు పొద్దుగు రాష్ట్రం పాలు నాయకులు ఉదయం జరిగే అంత్యక్రియలకు హాజరు ఇక్కడకు వస్తారని భావిస్తున్నారు. కావడానికి కొంతమంది కేంద్రమంత్రులు, శ్రీ సంజీవయ్య స్మృతికి గౌరవదిహ్నంగా సోమవారం ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ ఉర్స్, రేపు హైదరాబాద్ జరపాలని నగరంలో పలువురు కార్మిక సంఘాలు నిర్ణయించాయి

శ్రీ సంజీవయ్య భౌతిక కాయానికి అంత్యక్రియలు రేపు ఉదయం జరుగుతాయి ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావు నేడు ఇక్కడి ప్రకటించారు.

రాష్ట్రం. ఏ ఇతర ప్రాంతాలనుంచి అనేకమంది హైదరాబాద్‌కు బయలుదేరి వస్తున్నందున, తమ నాయకుని అంతిమ దర్శనం చేసుకోవడానికి వారికి వీలుగా తన మంత్రివర్గ సహచరులతోను, ఇతర కాంగ్రెసు నాయకులతోను సంప్రతించి తగు నిర్ణయం చేసినట్లు ఆయన చెప్పారు.

నిన్నరాత్రి ఢిల్లీలో మరణించిన శ్రీ సంజీవయ్య భౌతికకాయాన్ని ప్రత్యేక విమానంలో ఈ సాయంత్రం అయిదు గంటల ఇరవై అయిదు నిమిషాలకు హైదరాబాద్ విమానాశ్రయానికి చేర్చారు.

కేంద్ర మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్, అఖిలభారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శులు శ్రీ శంకర్‌దయాళ్ శర్మ, శ్రీ జగ్‌జీవన్ యాదవ్, డాక్టర్ హెచ్ఆర్ అన్సారీ, సంజీవయ్య సతీమణి శ్రీమతి కృష్ణవేణి పార్లమెంటు సభ్యులు శ్రీ ఎస్. ఎస్. మిశ్రా, శ్రీ రామారావు మాదిగ, శ్రీ ఎం. జి. రెడ్డి, శ్రీ సంజీవయ్య భౌతికకాయం వెంట ప్రత్యేక విమానంలో వచ్చారు.

ఇద్దరూ శ్రీ ఇందిరాగాంధీ, ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు రాష్ట్రపతులు. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మహావ్యక్తి ఇస్తాయిన్, కార్యదర్శి శ్రీ పి. చక్రపాణి పత్రికాధ్యక్షులు, ప్రముఖులు తిరిగి ప్రత్యేక విమానంలో శ్రీ సంజీవయ్య భౌతికకాయానికి శ్రద్ధాంజలి ఘటించారు.

సరిగా సాయంత్రం 5.15 కి విమానం భౌతికకాయాన్ని తెచ్చిన ప్రత్యేక విమానం విమానాశ్రయంలో దిగింది.

అప్పటికే విమానాశ్రయం నిండా ప్రజలు గుమిగూడి "సంజీవయ్య అమర్ రహే" అన్న నినాదాలతో ప్రాంగణం మారుమ్రోగింది.

అంతకు ముందు ఢిల్లీ నుంచి వచ్చిన మరో విమానంలో దిగిన కొడుకు శ్రీయుత శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య విమా

మిగతా 2 వ పేజీలో

1972 మే 9 మంగళవారం
శ్రీ వికారి నామ సంవత్సర అధిక వైశాఖ బహుళ ఏకాదశి
ఏకాదశి: రా॥ 12.05 పూర్వాభాద్ర: సా॥ 4–48
వర్జ్యం: రా॥ 1–34 నుంచి 2–59 వరకు

1972 మే 10 బుధవారం
శ్రీ వికారినామ సంవత్సర అధిక వైశాఖ బహుళ ద్వాదశి
ద్వాదశి: రా॥ 8–56 ఉత్తరాభాద్ర: సా॥ 2–37
వర్జ్యం: రా॥ 1–17 నుంచి 2–42 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

శ్రీ సంజీవయ్య

ఆ పెద్ద కళ్ళు మరి వెలుగులను జిమ్మవా? ఆ విందు పెదవులపై చిరునవ్వు మరి చిందులాడదా? ఆ తేనెనోసల కిచకం మాధుర్యాలను మరి కురిపించదా? ఆ గుండ్రని ముఖం జీవకళలతో మరి శోభించదా? ఆ మెత్తని మనసు అన్యుల కష్టాలను చూచి, కడగండ్లను చూచి, మరి కరగదా? ఆ ప్రేమార్ద్ర హృదయం మరి స్పందించదా?

ఇవి నమ్మరాని–నమ్మలేని—విషయాలు. అయినా, నమ్మక తప్పదు. రెండు దశాబ్దాల నుంచి ప్రజా నాయకుడుగా అందరి ప్రేమ గౌరవాలను పుష్కలంగా పొందుతున్న శ్రీ దామోదరం సంజీవయ్య మరి లేరు. నిన్న (ఆదివారం) రాత్రి మన మధ్యనుంచి ఆయన వెళ్ళిపోయారు.

కొంతకాలంగా ఆయన ఆరోగ్యం పరిగా లేదని మనకు తెలుసు. ఆయన దుర్బలంగా వుంటున్నారని మనకు తెలుసు కాని, ఇంతలో—ఇంత హఠాత్తుగా—ఆయన వెళ్ళిపోతారని మనం అనుకోలేదు.

ఆధునిక యుగం వయః పరిమాణాల ప్రకారం ఆయన వయస్సు పెద్దదికాదు. ఈ మధ్యనే యాభై పెళ్ళిగా, యాభై ఒకటిలో ఆయన ప్రవేశించారు. మరి నాలుగు కాలాల పాటు ప్రజా సేవ చేయగలరనే, దేశాభ్యున్నతికి పాటుపడగలరనే, మనం విశ్వసించా ము కాని, తలవని తలంపుగా మృత్యువు ఆయనను కబళించింది. ఆయనతోపాటుగా ఆయనపై మనం పెట్టుకున్న మన ఆశలను అది కబళించింది; ప్రజలకు, దేశానికి ఆయన చేయవలసి వున్న మంచిని అది కబళించింది.

పగలో మరిగినా, ఆయన దృష్టినుంచి ఆయనది విందు బ్రతుకే మద్రాసులో, కర్నూలులో, హైదరాబాదులో, న్యూ ఢిల్లీలో ఎన్నోసార్లు ఆయన మంత్రి; ఒకసారి ఆయన ముఖ్యమంత్రి; రెండుసార్లు కాంగ్రెస్ ప్రెసిడెంట్. మొదటిసారి ముఖ్యమంత్రి పదవికి ఎన్నికైనప్పుడు ముఖ్యమంత్రులందరిలో ఆయనే చిన్న; మొదటిసారి కాంగ్రెసు ప్రెసిడెంట్ పదవిని స్వీకరించినప్పుడు కాంగ్రెసు ప్రెసిడెంట్ లందరిలో ఆయనే తిరిగి చిన్న. అయినా, ప్రతి పదవిలో ఆయన రాణించారు; ప్రతి పదవిని ఆయన రాణింపుకు తెచ్చారు.

పదవికి, విన్నమతకు పొత్తు తక్కువైన కాలంలో పదవితో ఆయన విన్నమతను మిళితం చేశారు. పదవికి, నైతికపు విలువలకు పన్ని హితత్వం చెడు గా తప్ప కానరాని కాలంలో పదవులకు నైతికపు సౌరభాన్ని ఆయన పమ కూర్చారు.

పెద్ద పదవులలో వున్నప్పుడు ప్రల్లదించ నట్లే ఆ పదవి లేనప్పుడు ఆయన క్రుంగి పోలేదు కూడా. పదవి పోతే బ్రతుకే పోయినట్లు ఆయన బాధపడలేదు; పార్టీని, దేశాన్ని, ప్రపంచాన్ని దుయ్యబడలేదు. పదవిలో వున్నప్పుడువలె లేనప్పుడు సయితం ఒకే విధమైన సంతోషం, సౌజన్యం, సహృదయత ఆయనలో కానవచ్చేవి.

ఎన్ని పదవులలో ఎంతకాలంపాటు వున్నా, ఆయన నిర్ధనుడే ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పుకొన్న తర్వాత ఆయనకు ఒక కారు కూడా లేదు ఇళ్ళు, వాకిళ్ళు, తక్కిన ఆస్తిపాస్తులు మొదలే లేవు ఆయన సంపాదించుకున్న ఆస్తిపాస్తులు ప్రజాప్రేమ, ప్రజా గౌరవం మాత్రమే. అవి ఎన్నిటికి తరగని ఆస్తిపాస్తులు; శాశ్వతంగానిలిచే ఆస్తిపాస్తులు.

పుట్టింది, పెరిగింది విద్యాసంస్కృతులకు అవకాశం దొరవు పూజ్యమైన సంఘంలో. అయినా, విద్యా సంస్కృతులకు మారుపేరుగా ఆయన చెల్లారు. పుట్టింది, పెరిగింది యుగ యుగాలుగా అవమానించబడుతున్న, అణగద్రొక్కబడుతున్న సంఘంలో. అయినా, క్రోధవిద్వేషాలతో కాక, ప్రతీకారేచ్ఛతోకాక, క్షమతో, ప్రేమతో, అమృతంతో ఆయన తన హృదయాన్ని నించుకున్నారు.

ఏ దృష్టి నుంచి చూచినా ఆయన విశిష్టవ్యక్తి. ఏ కోణం నుంచి పరిశీలించినా ఆయనది సార్థక జీవితం ఏ వెలితి లేకుండానే ఆయన వెళ్ళిపోయారు; వెలితి—పెద్ద వెలితి—పూడని వెలితి — మిగిలింది మన రాష్ట్రానికే, మన దేశానికే, మనకే!

కాంగ్రెసు అధ్యక్షుడుగా మృతి చెందిన మొదటి వ్యక్తి

న్యూఢిల్లీ, మే 8— కాంగ్రెసు వర్కింగ్ కమిటీ మే 11 వ తేదీన ఇక్కడ సమావేశమై, శ్రీ దామోదరం సంజీవయ్య అకస్మాత్తుగా కారణంగా పార్టీ అధ్యక్ష స్థానంలో ఏర్పడిన ఖాళీని భర్తీచేయడానికి అనుసరించవలసిన మార్గాల గురించి చర్చిస్తుంది.

అఖిలభారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ నందిగజేష్ యాదవ్ నేటి ఉదయం ఇక్కడ ఈ విషయాన్ని యు.ఎన్.ఐ విలేకరికి తెలియజేస్తూ, కాంగ్రెస్ అధ్యక్ష పదవిలో వున్న వ్యక్తి మరణిస్తే చేయవలసిన ఏర్పాట్లన్నీయావు ఏర్పాట్ల గురించి తెలియజేసే నిబంధన ఏదీ పార్టీ రియమావళిలో లేని దృష్ట్యా ప్రస్తుత సమస్యకు పరిష్కారాన్ని కనుగొనడానికి వర్కింగ్ కమిటీ సమావేశం అవసరమైనట్లు వివరించారు.

కాంగ్రెసు పార్టీ చరిత్రలో అధ్యక్ష పదవిలో వుండి నిర్యాణం చెందినవారిలో శ్రీ సంజీవయ్య మొదటివారు.

విజయవాడలో మంగళవారం

విజయవాడ, మే 8— వేసవి వడగాడ్పులు ఈ సంవత్సరం విజయవాడ, పరిసర ప్రాంతాలలో నేటినుంచి ప్రారంభమయాయి

ఎండల తీవ్రత హెచ్చింది ఉష్ణోగ్రతలు పెరుగడం ప్రారంభమయింది.

రాత్రుళ్ళు కాస్త చల్లబడిపోతున్నది.

ఉష్ణోగ్రత

విజయవాడ, మే 8—

విజయవాడలో నేటి గరిష్ట ఉష్ణోగ్రత 100.4 ఫారన్ హైట్ డిగ్రీలు వున్నది

హైదరాబాద్‌లో గరిష్ట ఉష్ణోగ్రత 102.2 ఫారన్ హైట్ డిగ్రీలు వున్నది.

"రాజకీయంతోపాటు రసజ్ఞత మూర్తీభవించిన వ్యక్తి"

అనర్గళ వాగ్ధార ఆగిపోయింది. అశేష జనవాహినికి గంటల తరబడి కూర్చోబెట్టి వంద కూళ్ళ రాజకీయాలను పిట్ట కథలా, హరికథల్లా ఎంతో వినందుగా, హృదయానికి హత్తుకుపోయేట్టుగా చెప్పే అమృతమూర్తి ఇక లేదు.

శ్రీ దామోదరం సంజీవయ్య మరణించాడంటే ఆయన నెరుగున్న వాళ్లెవరు నమ్మలేరు. ఆయన మిత్రులైనా, సన్నిహితులపైనా ఆయన ప్రభావం అలాంటిది.

వస్తుతః చదువుకున్నవాడు, సంస్కారం గలవాడు. బాధలు పడ్డవాడు, బాధలు గ్రహించగలవాడు. కవి హృదయం ఆయనది. కవి కూడా. మొదట రాజకీయానికి జోంపాడి జోకొట్టిన వ్యక్తిత్వం ఆయనది. కోదాడు వెళ్ళినా, మంగళగిరి వెళ్ళినా పెద్ద మంగళం వెళ్ళినా ఆయన ఉపన్యాసాలంటే వేలాది మంది వచ్చేవారు. రాజకీయానికి రసజ్ఞత జోడించి, ఎక్కడికక్కడ ప్రజా హృదయాన్ని ఆకట్టిన మహామనిషి శ్రీ సంజీవయ్య.

చిన్నప్పుడు ఆడుకుంటూ, ఆడుకుంటూ వెళ్ళి కుడితి గుంటలో పడిపోయి చచ్చి బ్రతికారట శ్రీ సంజీవయ్య. తిండికి, ఇటుకు పరిగలేని సంసారంలో పుట్టి "ఇంతై, ఇంతింతై" అన్నట్టుగా మోకాళ్ళ పర్వతాలు, చుక్కల పర్వతాలు ఎక్కి, కొండ శిఖరాన్ని చేరుకుని నలువైపు చూస్తున్న సమయంలో ఒక్కమాటుగా, హఠాత్తుగా ఆయన మరణించడం అనేకమంది మిత్రులను కన్నకూర్చి పట్టు కూర్చివేసింది. చనిపోయేనాటికి ఆయనవయస్సు యాభై ఒకటి. బ్రతికినంతకాలం బ్రతకాల్సిన వయస్సు ఆయనది.

మద్రాసు యోగాంబర్ వీధిలో. చిన్నగదిలో, చదువు పూర్తిచేసుకుని మిత్రులతో కాలక్షేపం చేస్తున్న శ్రీ సంజీవయ్య మంత్రి అవుతాడని ఎవరూ అనుకోలేదు. అప్పటికింకా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడలేదు. మద్రాసు ముఖ్యమంత్రిగా వచ్చిన శ్రీ రాజగోపాలాచారి మంత్రి పదవి ఇవ్వడానికి ఒక చురుకైన హరిజన యువకుడి కోసం వెతికితే, కర్నూలు జిల్లా నుంచి వచ్చిన శ్రీ సంజీవయ్య పేరు కన్పించింది. వెతికి పట్టుకురమ్మ కర్నూలు జిల్లా కలెక్టరుకు టెలిఫోను చేస్తే, ఊరు వాడా వెతికినా, జిల్లా అంతా వెతికినా సంజీవయ్య కనిపించలేదట. అదే సమయంలో ముఖ్యమంత్రి శ్రీ రాజాజీ వుంటున్న వీధి దగ్గరలో ఒక రూములో శ్రీ సంజీవయ్య వుంటున్నట్లుగా మరో నలభై ఎనిమిది గంటలకుగాని వాళ్ళకు తెలియలేదట.

తెల్లవారితే ప్రమాణ స్వీకారం అనగా బ్రతికి రోజుగాని శ్రీ సంజీవయ్యకు తాను మంత్రి అవుతున్నట్లు తెలియదు. తెలిసిన వెంటనే ఆయన ఆశ్చర్యపడాడో లేదో ఎవరికి తెలియదుగా. చుట్టూరా వున్న మిత్రులు మాత్రం ఎంతో ఆశ్చర్యపడి, వెంటనే అర్ధరాత్రికి రాత్రి కొత్త బట్టలు ఆయనకు కుట్టించి, తెల్లవారేసరికి ప్రమాణ స్వీకారానికి హాజరువరిగా నిలిపారు. ఆ రోజు ఆ గదిలో వున్న ఆయన మిత్రులైన ఒక రెడ్డిగారు ఆ సంఘటనను జ్ఞాపకం చేసుకొని కంటతడి పెడుతుంటే నా కెంతో ఆశ్చర్యం వేసింది.

అలాగే దాదాపు రెండేండ్లపాటుగా ముఖ్యమంత్రి పదవి నిర్వహించి గద్దె దిగిన తర్వాత శ్రీ సంజీవరెడ్డి మళ్ళీ తన మంత్రివర్గంలో చేరమని శ్రీ సంజీవయ్యను కోరితే, తనతోపాటు తన మిత్రుడు శ్రీ అల్లూరి సత్యనారాయణకు కూడా మంత్రి పదవి ఇస్తే మంత్రివర్గంలో చేరగలనని భీష్మించుకున్న వ్యక్తిత్వం శ్రీ సంజీవయ్యది.

గాంధీని ఆయన చూడలేదట. గాంధి వారసుడు శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ఆయనను పిలిచి అఖిలభారత కాంగ్రెస్ సంస్థకు అధ్యక్షుడిని చేశారు. రాజాజీతరాల అళగు, వెనుకబడ్డ వర్గాల పునరుద్ధరణకు. వారిలో రాజకీయ చైతన్యాన్ని రగిలించేందుకు శ్రీ నెహ్రూ ఆనాడు ఆ పని చేశారు. ఆ రోజుల్లో కాంగ్రెస్ సంస్థ తీసుకోబోతున్న కొత్త మలుపుకు ఆనాడు జరిగింది నాంది ప్రస్తావన.

దానికి కారణం అంతకుముందు రెండేళ్ళపాటు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా శ్రీ దామోదరం సంజీవయ్య తీసుకున్న అనేక మౌలిక చర్యలు ఆనాటి ప్రధాని శ్రీ నెహ్రూలో కొత్త ఆసక్తిని కల్గించాయి.

వెనుకబడ్డ వర్గాలకు ఉద్యోగావకాశాలలో వర్ణాలుగు శాతం రిజర్వు చేయడమనే మాటాన్ని శ్రీ సంజీవయ్య ప్రతిపాదించాడు అంటితో ఆగకుండా ప్రమోషన్ అవకాశాలలో కూడా వారికి వర్ణాలుగు శాతం ఆయన రిజర్వు చేయడం అఖిలభారత స్థాయిలో ప్రవేశపెట్టాలని చర్చ.

ఆ చర్చలను అనేకమంది రాజకీయవాదులు హర్షించలేదు.

పరిణామం చరిత్ర చెబుతోంది, ఆనాడు శ్రీ సంజీవయ్య ఒకవిధంగా ఓడిపోయినా, మళ్ళీ రాజకీయంగా బ్రతికిబట్టగట్టి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి హయాంలో కాంగ్రెసు సంస్థకు అధ్యక్షులై, సంఘంలో మెకారిటిగా వున్న వెనుకబడ్డవర్గాల మహత్తరమైన రాజకీయ చైతన్యాన్ని వెలువరగా తేవడం కళ్ళారా చూచి ఆనందించాడు. ఆరోగ్యం బాగుండి మొన్న ఎన్నికలలో ఊరూరా తిరగగలిగితే ఎన్నికల ఫలితాలు ఆయన ముద్ర మరింత స్పష్టంగా వుండేది

ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామిక రాష్ట్రం చేయాలని ఆయన ఎన్నో కలలుకన్నారు. ఆ కలలు ఫలితం ఈనాడు మహా వటవృక్షాలుగా విస్తరించిన భారత్ హెవీ ఎలెక్ట్రికల్స్, సింథటిక్ డ్రగ్స్ మొదలైన భారీ పరిశ్రమలు,

ఒక విధంగా చెప్పుకోవాలంటే ఆంధ్ర రాజకీయ రంగంలో సంజీవయ్య పుట్టం ఒక మహత్తరమైన విశిష్ట ఘటం.

"సంజీవయ్య మనుషులు" అనగానే ఫలానా వాళ్ళు అని స్పష్టంగా గుర్తుపట్టగలిగినట్టుగా కన్పిస్తారు శ్రీ సంజీవయ్య అనుయాయులు.

తాపీగా కనిపిస్తారు. దీర్ఘంగా ఆలోచిస్తారు. మొండిగా, దేనికైనా తెగించేందుకు సిద్ధంగా వుంటారు. వాళ్ళలో అన్ని కులాలవాళ్ళు వున్నారు. అన్ని మతాలవాళ్ళు వున్నారు. అవకాశాలకోసం దేబిరించరు. తాము నమ్మిన దానికై కలబడేందుకు వచ్చిన అమూల్య అవకాశాలను సయితం తృణప్రాయంగా వదులుకొనడానికి వెనుదీరరు నిర్ధంగా వుంటారు.

వాళ్ళు ఇప్పుడు రాజ్యాలకి వచ్చారు. వాళ్ళ ఆశయాల సాధనకు మహత్తర కృషికి ప్రారంభం దాడు.

కర్నూలులో, కుగ్రామంలో, హరిజన కుటుంబంలో పుటిన శ్రీ దామోదరం సంజీవయ్య మంత్రి అయిన తరువాత. కర్నూలులో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడ తరువాత పెళ్ళిచేసుకున్నాడు. అయిన అత్తవారు నీకిందరాబాద్ వాస్తవ్యులు నీకిందరాబాద్ ప్రకాశకరం. ముఖ్యంగా బోయిగూడా బస్తీ ప్రజలు కడుపులో శ్రీ సంజీవయ్యను తమ అల్లుడిగా చూచుకుంటారు.

శ్రీ సంజీవయ్య భౌతికకాయాన్ని ఢిల్లీనుంచి తీసుకువచ్చి సర్వాలంకరణతో "ప్రదేశ్ కాంగ్రెస్ కేంద్రం" గాంధీభవన్‌లో వుంచుదామనుకుంటే. నీకిందరాబాద్ కాంగ్రెస్ నాయకులు అందుకు ఒప్పుకోకుండా బోయిగూడా సంజీవయ్య అత్తగారింటి లోనే ఆయన భౌతికకాయాన్ని వుంచాలని పట్టుబట్టారు.

తెలంగాణా ప్రకాశకం శ్రీ సంజీవయ్యను ఎప్పుడూ ప్రత్యేకంగా ఒక ప్రాంతానికి చెందిన నాయకునిగా పరిగణించలేదు. తెలుగువాళ్ళ నాయకుడుగా అభిమానించాడు.

తెలంగాణా అభివృద్ధికి ముఖ్యమంత్రిగా శ్రీ సంజీవయ్య ప్రతిపాదించిన 'ఫైవ్ ఫీచర్'ను తూ.చా. తప్పకుండా అవలంబించి వుంటే తరువాత వచ్చిన ప్రత్యేక తెలంగాణా ఉద్యమం రాకుండా వుండేదని చాలామంది రాజకీయ నాయకుల అభిప్రాయం.

రాష్ట్ర కాంగ్రెస్ సారథ్యానికి శ్రీ పి.వి.నరసింహారావు రెడ్డి అన్నట్లు శ్రీ దామోదరం సంజీవయ్య తెలంగాణా. ఆంధ్ర ప్రాంతాల మధ్య వారధిలా పని చేశారు. ఆయన పవిత్ర స్మృతులు ఇరుప్రాంతాల వారు కలకాలం పరిసమాప్తంగా హృదయాలలో నిలుపుకుంటారు

మళ్ళీ వాసనలు అగిపోయాయి. అనర్గళ వాగ్ధార ఆగిపోయింది. అశేష ప్రజానీకాన్ని కదిలించి, అలరించిన రూపు మాసిపోయింది. ఊరుమాత్రం మిగిలింది. తరతరాలకు తరగని ఊరుగా, బాసగా మిగిలిపోయింది.

రూపుమాసినా, ఊరుమాయని శ్రీ సంజీవయ్య పహ్లవం ప్రమాణాన లేని కలబడి బాధలను, గాయాలను, కన్నీళ్ళను, కడగండ్లను చిరదినం చూపించే అనంతమూర్తిగా మిగిలిపోయాడో, వెల్లడి చి వెడకల వరాల అనంత హృదయాలలో ఊపిరిగా మిగిలిపోయాడు.

— సుబ్బారావు

రాష్ట్రంలో మురికివాడల హైదరాబాదులో విషాద ఛాయలు

నిర్మూలనకు బోర్డుఏర్పాటు

త్వరలో బిల్లు ప్రతిపాదించ నున్నట్టు మంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాస్ వెల్లడి

మద్రాసు, మే 7—

ఆంధ్రప్రదేశ్‌లో మురికివాడల నిర్మూలనకు ఒక బోర్డును ఏర్పాటుచేయడానికి ఈ ఏడాది ఒక శాసనం చేయనున్నట్టు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాస్ నేడిక్కడ చెప్పారు.

ఈ పేరకు బిలును అసెంబ్లీ వచ్చే సమావేశంలో ప్రవేశపెట్టనున్నట్టు ఆయన పేర్కొన్నారు. గృహనిర్మాణంపై ఉదయం జరిగిన మూడురోజుల గోష్ఠికి హాజరై ఆయన నేడిక్కడకు వచ్చారు.

రాష్ట్రంలో మురికివాడల నిర్మూలన కార్యక్రమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమివ్వాలని కోరుతున్నదని. అందువల్లనే అందుకు బోర్డు ఏర్పాటుచేయాలని నిర్ణయించామని శ్రీ లక్ష్మణదాస్ వివరించారు.

ఆంధ్రప్రదేశ్‌లో గృహనిర్మాణ కార్యక్రమాలలో ప్రస్తుతం హౌసింగ్‌బోర్డు విస్తృతమైనది.

మురికివాడల నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం సహాయం తగినంతగా లభించగలదని తనకు కేంద్ర మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ హామీ నిచ్చినట్టు ఆంధ్రప్రదేశ్ మంత్రి వెల్లడించారు.

గ్రామీణ గృహనిర్మాణానికి కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యమివ్వగలదని శ్రీ లక్ష్మణదాస్ అన్నారు

అగ్నిప్రమాదాలవల్ల ఇప్పుడు కోల్పోయిన వారికి సహాయం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది 70 లక్షలు వ్యయపరుస్తున్నట్లు ఆయన చెప్పారు.

శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలో గృహ నిర్మాణానికి ముందుగా సహాయం చేయాలని భావిస్తున్నట్టు మంత్రి పేర్కొన్నారు.

(1 వ పేజీ తరువాయి)

నాశ్రయంలో తమ మిత్రుడు చూడగానే దుఃఖం ఆపుకోలేక కలతపడ్డారు. తమ సన్నిహితుడిని కోల్పోయిన బాధ భరించలేక బోరున విలపించినవారు వందల మంది విమానాశ్రయంలో కనిపించారు.

గవర్నర్ శ్రీ బ్రహ్మానందరెడ్డి, ముఖ్యమంత్రి శ్రీ పి.వి. నరసింహారావు, డాక్టరు చెన్నారెడ్డి, మహమ్మద్ ఇస్మాయిల్ తదితర మంత్రులు శ్రీ సంజీవయ్య భౌతిక కాయంపై పువ్వులుచల్లి వుంచి శ్రద్ధాంజలి ఘటించారు.

పువ్వులతో అలంకరించిన పోలీసు శకటం మీద శ్రీ సంజీవయ్య దేహాన్ని విమానాశ్రయం నుంచి సికింద్రాబాదు నగరవీధుల గుండా తీసుకువెళ్ళారు. సికింద్రాబాదులోని బోయిగూడలో రాజలాంఛనాలతో శ్రీ సంజీవయ్య దేహాన్ని ఖననం చేశారు.

అంతిమ దర్శనం కోసం వేలాది ప్రజలు బోయిగూడ ఇంటిముందు బారులు తీర్చి వున్నారు.

శ్రీ సంజీవయ్య దేహానికి రేపు ఉదయం సికింద్రాబాదులోని పాటిగడ్డ శ్మశాన వాటికలో అంత్యక్రియలు జరుగుతాయి. ఉదయం ఎనిమిది గంటలకు బోయిగూడ ఇంటి నుంచి ఊరేగింపు బయలుదేరుతుంది.

రేపు ఉదయం 7.30 గంటలకు శ్రీ సంజీవయ్య భౌతికకాయాన్ని స్మశానవాటికకు తీసుకెళ్ళే ఊరేగింపు బోయిగూడ నుంచి బయలుదేరుతుందని, ఈ ఊరేగింపులో అందరు పాల్గొనాలని హైదరాబాద్ నిటి కాంగ్రెసు అధ్యక్షుడు పార్టీ కార్యకర్తలకు, పాలు భూతిపరులకు విజ్ఞప్తిచేశారు.

ఉస్మానియా విశ్వ విద్యాలయం, దాని అనుబంధ కళాశాలలు నేడు మూసివేశారు.

ఉస్మానియా విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ శ్రీ ఎస్. నరోత్తమరెడ్డి ఒక పత్రికా ప్రకటన చేస్తూ శ్రీ సంజీవయ్య స్మృతి తరగని గ్రాంతి కలిగించిందని అన్నారు. ఆయన మృతితో దేశం గొప్ప దేశభక్తుని కోల్పోయినట్లు తెలిపారు.

శ్రీ నరోత్తమరెడ్డి

శ్రీ సంజీవయ్య గొప్ప దేశ భక్తుడని, సరిపాలనా దక్షుడని ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్-ఛాన్సలర్ శ్రీ ఎస్, నరోత్తమ రెడ్డి తమ సంతాప సందేశంలో శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన ముఖ్యమంత్రిగా వుండగా, ఎ. ఐ. సి. సి. అధ్యక్షుడుగావుండి ఆయనతో కలసి పనిచేసే అదృష్టం తనకు కలిగిందన్నారు.

విశ్వవిద్యాలయం కార్యాలయాలు, అనుబంధ కళాశాలలు శ్రీ సంజీవయ్య స్మృతికి గౌరవ చిహ్నంగా మూసివేయవలసిందని వైస్ ఛాన్సలర్ ఉత్తరువులు జారీచేశారు

శ్రీ సంజీవయ్య స్మృతికి గౌరవచిహ్నంగా దక్షిణమధ్య రైల్వే కార్మికసంఘ నేడు జరపాలనుకొన్న కార్యక్రమాలు దినాన్ని వాయిదా వేశారు.

ఆయన మృతివల్ల కార్మిక కర్షక వర్గానికి నష్టమేనని కొల్పోయినట్లు సంఘం నేడు చేసిన సంతాప తీర్మానంలో తెలియజేశారు. ఆయన సేవలను సదా గుర్తుంచుకొంటామన్నారు.

డాక్టర్ చెన్నారెడ్డి

శ్రీ సంజీవయ్య ఆకస్మిక మరణం వార్త అందరికి దిగ్భ్రాంతికలిగించిందని మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి తమ సంతాప సందేశంలో తెలియజేశారు.

అధికార కాంగ్రెసుపా అధ్యక్షుడుగా ప్రధాన మంత్రి తరువాత నాయకత్వం వహిస్తున్న శ్రీ సంజీవయ్య అభ్యుదయ కరమైన విధానాలను రూపొందిస్తున్నారని అటువంటి ముఖ్య సమయంలో శ్రీ సంజీవయ్య దూరమైపోవడంవల్ల ఏర్పడిన లోటును భర్తీచేయడం కష్టమని శ్రీ చెన్నారెడ్డి తమ సందేశంలో పేర్కొన్నారు. ఆయన కుటుంబానికి తమ సానుభూతి తెలియజేశారు.

శ్రీ పురుషోత్తంరెడ్డి

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ వి. పురుషోత్తంరెడ్డి, శ్రీ దామోదరం సంజీవయ్య మృతికి సంతాపం తెలుపుతూ చేసిన ప్రకటనలో శ్రీ సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభ్యున్నతికి చేసిన కృషి సాధించిన ప్రగతి రాష్ట్ర ప్రజలకు మధుర స్మృతులుగా కలకాలం నిలచి వుంటాయన్నారు. శ్రీ సంజీవయ్యను సాంఘిక న్యాయంకోసం కృషి చేసే ప్రముఖ వ్యక్తిగా శ్రీ పురుషోత్తం రెడ్డి అభివర్ణించారు.

శ్రీ నిజలింగప్ప శ్రద్ధాంజలి

హుబ్లి, మే 8— శ్రీ సంజీవయ్య మృతి దేశానికి గొప్పనష్టమని అఖిల భారత కాంగ్రెసుకు చివరి అధ్యక్షులుగా పనిచేసిన శ్రీ ఎస్. నిజలింగప్ప అన్నారు

శ్రీ సంజీవయ్యను గొప్ప దేశభక్తునిగా ఆయన అభివర్ణించారు.

శ్రీ అనగాని భగవంతరావు

రాష్ట్ర అర్థిక మంత్రి శ్రీ అనగాని భగవంతరావు దివిసీమ సంతాప ప్రకటనలో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య అకస్మికంగా మరణించినట్లు అందిన వార్త తనకు విభ్రాంతి కలిగించిందన్నారు.

స్వర్గీయ సంజీవయ్య తనకు ఆప్త మిత్రుడని అన్నారు. ఆయన మృతివల్ల దేశం దుర్బల వర్గాల సంక్షేమం కోసం కృషి చేసే ఉత్తమ సంఘ సేవకుని కోల్పోయిందని శ్రీ అనగాని పేర్కొన్నారు.

శ్రీ వెంగళరావు జోహారు

శ్రీ సంజీవయ్య మృతివల్ల, జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ గొప్ప ధాన్ని కోల్పోయిందని పరిశ్రమల మంత్రి శ్రీ వెంగళరావు తమ సంతాప సందేశంలో పేర్కొన్నారు.

శ్రీ కె. ఎల్. రావు విస్మయం

"శ్రీ సంజీవయ్య ఆకస్మిక, అకాల మరణం వార్త నన్ను క్రుంగ తీసింది" అని కేంద్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ కె. ఎల్. రావు అన్నారు.

"ఆయన మృతివల్ల దేశం ఒక విజ్ఞమైన దేశభక్తుణ్ణి ఆంధ్రప్రదేశ్ ఉత్తమ పుత్రుణ్ణి కోల్పోయింది" అన్నారు.

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్ గుప్తా మాట్లాడుతూ "దయార్ద్ర హృదయుడు, మెచ్చుకోదగిన మూర్తిత్వం" అన్నారు.

మార్క్సిస్టు పార్టీ నాయకుడు శ్రీ బసవపున్నయ్య మాట్లాడుతూ "సోషలిస్టు పద్ధతులను అమలు జరపదలిస్తే సంస్కరణలు అన్నివర్గాలకు వర్తించేటు ఒకేసారి ఎందుకు చేయరు?

ఈ సందర్భంగా తాను సోదరులకొక విజ్ఞప్తి చేయదలుచుకొన్నాను. సోదర ప్రజలు ఇప్పటికైనా విజ్ఞం తెలుసుకొని ఇప్పటికైనా ఐకమత్యంగా వ్యవహరించడం అవసరం.

సంవత్సరానికి అయిదు వేల తక్కువ రాబడి కలవారికి, వారు ధనవంతులు కిందకు రారని, ఇలా కంటూన్సు వేయడం లేదు ప్రజలు మాత్రం కనీసపు పాలు రాబడి అయిదు వేల రూపాయలకు తగ్గకుండా వుండవలసినంటే మూడు 30 ఎకరాల మాగాణి, 70 ఎకరాలు మెట్ట పరిమితిగా పెట్టవలసి వుంటుంది.

ప్రతి పూరిలోను ప్రజలకు జరిగే అన్యాయాన్ని గురించి సభలు పెట్టాలి, ఆందోళన జరపాలి, స్వచ్ఛ యోజక రాజకీయ నాయకుల చేతులలో బలికాకుండు, న్యాయమైన హక్కులకోసం పోరాడాలి. త్యాగాలకు కూడా సంసిద్ధులు కావాలి ఈనాడు మనకు జరిగే అన్యాయాన్ని ఎదుర్కొనకపోతే, భవిష్యత్తు, మీ పిల్లల భవిష్యత్తు శోచనీయమవుతుంది.

సిమ్మగడ్డ సత్యనారాయణ,
డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు (రిటైర్డు),
దుగ్గిరాల, గుంటూరు జిల్లా.

ఎగుమతుల పరపతి

హామీసంస్థ కొత్త పథకాలు

న్యూఢిల్లీ, మే 8— ఎగుమతిదారులు ప్రమోజనార్థం భారత ఎగుమతుల పరపతి హామీ సంస్థ కొత్త హామీపథకాలను ప్రవేశపెడుతున్నది.

ఎగుమతిచేసే వస్తువులకు దేశంలోగల ధర వరకు అడ్వాన్సులు మంజూరు చేయడానికి బ్యాంకులకు హామీనిచ్చే ఒక పథకం వీటిలో వుంది.

1971 సంవత్సరం మొదటి పది నెలలు ఎగుమతుల పరిపతిసంస్థ గణనీయమైన అభివృద్ధిని సాధించింది.

విదేశీ వాణిజ్య మంత్రిత్వశాఖ వివేచిక ప్రకారం అక్టోబరు మాసాంతానికి 8,597 మంది ఎగుమతిదారులు తమ వస్తువులను సంస్థద్వారా భీమా చేశారు. గత సంవత్సరం భీమాచేసిన వారి సంఖ్య 3,235.

గత సంవత్సరం సంస్థ 232.21 కోట్ల రూపాయల విలువగల పరకలను భీమా చేసింది.

తమిళనాడు సోషలిస్టు పార్టీ ప్రాంతీయ మహాసభ మే 21 వ తేదీన కాంగ్రెసు రాజకీయ మహాసభలో పాల్గొనడానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి మదురై వచ్చినప్పుడు విరసన ప్రదర్శన జరిపాలన్న విజ్ఞప్తియాన్ని దాదాపు ఇక్కడ నుంచి హైదరాబాద్ వెళ్ళారు.

ఎగుమతుల పరపతి

హామీసంస్థ కొత్త పథకాలు

న్యూఢిల్లీ, మే 8— ఎగుమతిదారులు ప్రమోజనార్థం భారత ఎగుమతుల పరపతి హామీ సంస్థ కొత్త హామీపథకాలను ప్రవేశపెడుతున్నది.

ఎగుమతిచేసే వస్తువులకు దేశంలోగల ధర వరకు అడ్వాన్సులు మంజూరు చేయడానికి బ్యాంకులకు హామీనిచ్చే ఒక పథకం ఏదో వుంది.

1971 సంవత్సరం మొదటి పది నెలలు ఎగుమతుల పరిపతిసంస్థ గణనీయమైన అభివృద్ధిని సాధించింది.

విదేశీ వాణిజ్య మంత్రిత్వశాఖ వివేచిక ప్రకారం అక్టోబరు మాసాంతానికి 8,597 మంది ఎగుమతిదారులు తమ వస్తువులను సంస్థద్వారా భీమా చేశారు. గత సంవత్సరం భీమాచేసిన వారి సంఖ్య 3,235.

గత సంవత్సరం సంస్థ 232.21 కోట్ల రూపాయల విలువగల పరకలను భీమా చేసింది.

ఒరిస్సాలో భూ కమత

శ్రీ దామోదరం సంజీవయ్య ఆకస్మిక మృతి

"జూన్ 10 లోపుగా ఇందిరా గాంధితో చర్చలకు అవకాశంలేదు"

—పాకిస్తాన్ ప్రెసిడెంట్ భుట్టో ప్రకటన

రావల్పిండి, మే 7—

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితో చర్చలు జూన్ 10 వ తేదీ లోపుగా జరిగే అవకాశం లేదని పాకిస్తాన్ ప్రెసిడెంట్ భుట్టో నే డిక్కడ స్పష్టంచేశారు.

న్యూఢిల్లీలో శిఖరాగ్ర సమావేశానికి ముందు 12 రోజులపాటు పశ్చిమ ఆసియా, ఆఫ్రికన్ దేశాలలో పర్యటించనున్నట్లు ఆయన చెప్పారు.

ఇవనరికి తాను పర్యటించిన ఎనిమిది దేశాలగాక మిగతా ముస్లిం దేశాలలో పర్యటించాలని తాను ఉద్దేశించినట్లు భుట్టో చెప్పారు.

"సంక్షోభం సమయంలో మమ్మల్ని బలపరచినట్లు ముస్లిం దేశాలను మేము ఎన్నడూ విస్మరించబోము"అని ఆయన అన్నారు.

మే 27 నుంచి తాను పర్యటించనున్న దేశాల పేర్లు భుట్టో చెప్పలేదు. అయితే తాను ఇథియోపియా పర్యటించనున్నట్లు ఆయన అన్నారు.

భుట్టో 11 దేశాలలో పర్యటించగలరని అభిజ్ఞ వర్గాలవారు తెలియజేశారు.

శ్రీమతి ఇందిరాగాంధితో తన శిఖరాగ్ర సభ చర్చల గురించి తాను ఆశాభావంతోను నిరాశాభావంతో కూడా లేదని భుట్టో చెప్పారు.

భుట్టో ఇంకా ఇలా అన్నారు:

"మేము నిష్కాపట్య హృదయంతో చర్చలకు వెళ్ళగలమని మాత్రమే నేను చెప్పగలను".

"మేము శాంతిని కోరుతున్నాము అయితే ఒకరి అదేశాలను అంగీకరించబోము. మీ దేశ ప్రయోజనాలను మేము గుర్తించు కొంటాము. వాటి పరిరక్షణకు శాయశక్తులా కృషి చేస్తాము".

కాశ్మీర్‌లో ఇండో-పాకిస్తాన్ యుద్ధ విరమణ ఉల్లంఘనలను గురించి ప్రస్తావించగా "అవి తీవ్రమైన"వని భుట్టో సమాధానమిచ్చారు.

అయితే అవి రెండుదేశాల మధ్య శాంతి సాధనకు జరుగుతున్న కృషికి అంతరాయం కాబోవని తాను ఆశిస్తున్నట్లు ఆయన అన్నారు.

అందువల్లనే వేల ఉపసంహరణ జరగాలని తాను కోరుతున్నట్లు భుట్టో తెలియచేశారు.

బంగ్లా ప్రధానితో పాకిస్తాన్ చర్చలు

భుట్టో అంగీకారం

బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్ రహమాన్, పాకిస్తాన్ మధ్య "ఏదో ఒక రూపంలో" చర్చలు జరిగినట్లు ప్రెసిడెంట్ భుట్టో ఒప్పుకున్నారు

"తమ మధ్య మొత్తం సంబంధాలకు సంబంధించి చర్చలు జరిగినట్టు ఆయన అన్నారు.

న్యూఢిల్లీలో హృద్రోగంవల్ల ఆదివారం రాత్రి 11 గంటలకు కాంగ్రెసు అధ్యక్షుని కన్నుమూత

"దేశానికి తీరనిలోటు": ప్రధాని ఇందిర, శ్రీ చవాన్, శ్రీ పి. వి. ప్రభృతుల జోహార్లు

న్యూఢిల్లీ, మే 7—

అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య నేటి అర్ధరాత్రి 11 గంటలకు ఇక్కడ హృద్రోగంవల్ల మృతిచెందారని తెలియజేయడానికి చింతిస్తున్నాము. ఆయన వయస్సు 61 సంవత్సరాలు.

పిన్న వయస్సులోనే ఆయన మరణించడంవల్ల వెలితి ఏర్పడిందని, దాన్ని పూరించడం కష్టమని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ అన్నారు. శ్రీ సంజీవయ్య మరణ వార్త "దిగ్భ్రాంతి కలిగించింది" అని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అన్నారు.

శ్రీ సంజీవయ్యకు వృద్ధురాలైన తల్లి, భార్య, దత్తపుత్రిక వున్నారు.

కొన్ని సంవత్సరాలుగా డయాబెటిస్‌కు చికిత్స పొందుతున్న శ్రీ సంజీవయ్య నేడు ఉల్లాసంగానే కనిపించారు.

కాంగ్రెసు అధ్యక్షుడు ఆదివారం ఉదయం మామూలుగా తనపని చేసుకొన్నారు.

సాయంత్రం ఇంటర్వ్యూలు ఇచ్చిన తరువాత మామూలుగా భోజనం చేశారు. నేటి రాత్రి 10-30 గంటలకు స్నానాల గదికి వెళ్ళి ఎంతసేపటికి పిలువరికి రాలేదు.

కొంతసేపు అయిన తరువాత ఆయన భార్య స్నానాల గది తలుపు తీయగా నేలపై ఆయన పడివున్నారు. వెంటనే డాక్టర్లను పిలిపించారు. శ్రీ సంజీవయ్య మృతి చెందినట్లు 11.00 గంటలకు డాక్టరు ప్రకటించారు.

శ్రీ సంజీవయ్య తల్లికి 80 సంవత్సరాల వయస్సు. ఆమె ప్రస్తుతం కర్నూలులో వున్నారు. కుమారుని మరణవార్తను ఆమెకు తెలియజేశారు.

ప్రధాని ఇందిర సంతాపం

శ్రీ సంజీవయ్య మరణవార్త తెలియగానే ప్రధాని ఇందిర శ్రీ సంజీవయ్య ఇంటికి వెళ్ళి శ్రీమతి సంజీవయ్యను పరామర్శించి అనునయించారు.

శ్రీ సంజీవయ్య ఆకస్మిక మృతికి తాను దిగ్భ్రాంతి చెందానని, ఆయన అకాల మరణం పార్టీకి, దేశానికి, వ్యక్తిగతంగా తనకు తీరనిలోటు అని ప్రధాని పేర్కొన్నారు, "అస్వస్థత నుంచి కోలుకుంటుండగా ఆయనను క్రూర మృత్యువు లాక్కొనిపోయింది. మరింతగా దేశానికి చేయవలసి వున్న ఒక వ్యక్తి ఆకస్మికంగా అస్తమించాడు" అని శ్రీమతి గాంధి తమ సంతాపం తెలియజేశారు.

శ్రీ ఇస్మాయిల్ సంతాపం

శ్రీ సంజీవయ్య ఆకస్మిక మృతిపట్ల ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఇస్మాయిల్ "దిగ్భ్రాంతి" ప్రకటించారు.

జాతి సంక్షేమానికి శ్రీ సంజీవయ్య తమ జీవితాన్ని అంకితం చేశారని, ఆయన భారత మాత పుత్రులలో మహోన్నతులలో ఒకరని అన్నారు.

శ్రీ కామరాజ్ సంతాపం

మద్రాసు, మే 7—సంజీవయ్య దేశానికి చేసినసేవ అమూల్యమైందని, ఆయన మరణం దేశానికి పెద్దలోటు అని పాతకాంగ్రెసు నాయకుడు శ్రీ కామరాజ్ వ్యాఖ్యానించారు.

"విషాదకరమైన వార్త"

"కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య ఆకస్మిక మరణవార్త నమ్మడానికి వీలులేని విషాద వార్త" అని కాంగ్రెసు పార్లమెంటు సభ్యుడు శ్రీ కె. ఎస్. ఎస్. ప్రసాద్ అన్నారు.

"నిన్నగాక మొన్ననే నేను, మరికొందరు మిత్రులు ఆయనను కలుసుకొనడం జరిగింది. ఆరోజు సాయంత్రం 6-30 గంటల నుంచి 8-30 గంటల వరకు ఇష్టాగోష్ఠిగా మాట్లాడుకున్నాము ఆయన సతీమణితో కూడా మాట్లాడడం జరిగింది" అన్నారు.

"ఆయన చాల ఉల్లాసంగా, కులాసాగా వున్నట్లు కన్పించారు, ఇంతలోనే ఇంతటి దారుణవార్త వినవలసి వస్తుందని ఊహించలేకపోతున్నాను" అని శ్రీ కె. ఎస్. ఎస్. ప్రసాద్ అన్నారు.

ఇటీవల ఆనారోగ్యంగా వున్నప్పటికి ఈ మధ్యనే శ్రీ సంజీవయ్యగారు కోలుకొన్నారని, మొన్నటి సంభాషణలలో కూడా ఆయన ఆరోగ్యం గురించి సంతృప్తిని వెల్లడించడం జరిగిందని, ఆయన కూడా అదే విధంగా కన్పించారని శ్రీ ప్రసాద్ పేర్కొన్నారు.

"ఇంతలోనే ఇంతటి మహోదాత్తమైన వార్త వినవలసి వస్తుందని కలలోకూడా అనుకోలేదు" అని అన్నారు.

"స్నేహశీలానికి, మంచితనానికి, నిజాయితీకి శ్రీ సంజీవయ్య నిదర్శనం" అని శ్రీ కె. ఎస్. ఎస్. ప్రసాద్ అన్నారు.

ఈ సమయంలో ఆయన కుటుంబానికి సతీమణికి సంతాపాన్ని, సానుభూతిని తెలియజేయడం తప్ప చేయగలిగిందేమీ లేదని అన్నారు.

శ్రీ సంజీవయ్య మృతి ఆంధ్రప్రదేశ్ కాక మొత్తం భారత దేశానికే తీరనిలోటు అని శ్రీ ప్రసాద్ పేర్కొన్నారు.

శ్రీ సంజీవయ్య జీవితవిశేషాలు

శ్రీ సంజీవయ్య కర్నూలుజిల్లా పెదపాడు గ్రామంలో 1921 ఫిబ్రవరి 14 వ తేదీన జన్మించారు. ఆయన జన్మించిన అయిదు రోజులలోనే తన తండ్రిని కోల్పోయారు.

కర్నూలులో హైస్కూల్ విద్య నభ్యసించారు. 1939 లో అనంతపురం కాలేజీలో చేరారు. అక్కడ బి.ఎ. డిగ్రీ తీసుకున్నారు. ఆ తరువాత మద్రాసు లా కాలేజీలో చేరారు.

1950 లో మద్రాసు హైకోర్టు అడ్వకేటుగా నమోదు అయ్యారు.

దేశ స్వాతంత్ర్య సమరంలో ఆయన ఉత్సాహంగా పాల్గొన్నారు. 1950 జనవరిలో తాత్కాలిక పార్లమెంటు సభ్యునిగా ఎన్నిక కావడంతో ఆయన రాజకీయ జీవితం ప్రారంభమైనది.

కర్నూలు జిల్లా నుంచి అప్పటి ఉమ్మడి మద్రాసు అసెంబ్లీకి ఎన్నికై, 1952 లో రాజగోపాలాచారి మంత్రి వర్గంలో గృహ నిర్మాణం, సహకారశాఖ మంత్రిగా పని చేశారు.

1962 లో కాంగ్రెసు అధ్యక్షునిగా ఎన్నికయ్యేవరకు ఆయన ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో, ఆంధ్ర రాష్ట్రంలో, ఆంధ్రప్రదేశ్‌లో మంత్రిగా పనిచేశారు.

1953 అక్టోబర్ 1 వ తేదీన ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు శ్రీ టి. ప్రకాశం మంత్రివర్గంలో కార్మిక, ఆరోగ్యశాఖమంత్రిగాను, ఆ తరువాత డాక్టర్ బి. గోపాలరెడ్డి మంత్రివర్గంలో రవాణా, పన్నులు, సహకారశాఖ మంత్రిగాను పనిచేశారు.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత శ్రీ సంజీవరెడి మంత్రి వర్గంలో శ్రీ సంజీవయ్య సహకార, సాంఘిక సంక్షేమ, దేవాదాయ, ధర్మాదాయ మంత్రిగా పనిచేశారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా 1960 నుంచి 1964 వరకు వున్నారు.

1962 లో శ్రీ సంజీవయ్య కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నికైనారు. కేంద్ర మంత్రి వర్గంలో 1963 నుంచి 65 వరకు కార్మిక, ఉపాధిశాఖ మంత్రిగా పనిచేశారు. ఆ తరువాత 1966 నుంచి పరిశ్రమలశాఖమంత్రిగా పనిచేశారు.

1971 లో లోకసభ ఎన్నికల తరువాత శ్రీ సంజీవయ్య తిరిగి కాంగ్రెసు అధ్యక్ష పదవి స్వీకరించారు.

శ్రీ సంజీవరెడ్డి కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నికైనప్పుడు శ్రీ సంజీవయ్య రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యారు. 1962 మార్చి 12 వ తేదీవరకు ఆయన ఆ పదవిలో ఉన్నారు.

1962 జూన్ 6 వ తేదీనుంచి 1964 జనవరి 6 వ తేదీవరకు ఆయన కాంగ్రెసు అధ్యక్షుడుగా పని చేశారు.

శ్రీ సంజీవయ్య రెండు విధాలుగా ప్రాముఖ్యత సంపాదించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నికైన మొదటి హరిజన శ్రీ సంజీవయ్య. అది విధంగా, మహాత్మా గాంధీకి అత్యంతప్రియమైన జాతి అధ్యక్షత కాంగ్రెసు అధ్యక్ష పదవి స్వీకరించడం శ్రీ సంజీవయ్యతో ప్రారంభమైంది. అంతేకాక శ్రీ సంజీవయ్య ఎన్నడూ గాంధీజీని చూడలేదు.

పశ్చిమ బెంగాల్ ఎన్నికలలో శ్రీమతి ఇందిరాగాంధి 'కుట్ర'

విజయవాడ సభలో శ్రీ జ్యోతి బసు ఆరోపణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, మే 7—పశ్చిమబెంగాల్‌లో మార్క్సిస్టులు ఈసారి ఎన్నికలలో గెలుపొంది అధికారంలోకి రాకూడదనే దృష్టితోనే ఒక నిర్ణీత పథకాన్ని తయారుచేసి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి ఎన్నికలను నిర్వహించారని, ఈ కుట్రను తమ పాలు పూర్తిగా గమనించలేక పోయిందని నేటి సాయంత్రం ఇక్కడ మార్క్సిస్టు పాలిట పక్షణ కమిటి ఆధ్వర్యాన జరిగిన సభలో పొలిటి బ్యూరో సభ్యుడు శ్రీ జ్యోతిబసు ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ పథకం తమ పార్టీకి మార్చి 11 వ తేదీన పూర్తిగా అర్థమయిందని, రాష్ట్రంలోని 280 నియోజకవర్గాలలో వామపక్షాలకు పూర్తి మెజారిటీవున్న 51 నియోజకవర్గాలలో కాంగ్రెస్ గూండాలకు, డబ్బుదాసు సరఫరాచేసే వారికి అండగా పోలీసుల సహాయాన్ని కూడా అందచేశారని ఓటర్లను కూడా పోలింగ్ స్టేషన్‌లకి వెళ్ళనీయకుండా అడ్డుకొంటూ కొందరి కాంగ్రెస్ గూండాలను పోలింగ్ కేంద్రాలకు పంపి కాంగ్రెస్ అభ్యర్థులకు అనుకూలంగా బేలట్ పెట్టెలలో ఓట్లు వేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

పశ్చిమ బెంగాలులో నేడు కాంగ్రెస్ పార్టీ కలుగజేసిన పరిస్థితులు, వామపక్షాల బలంగావుంటే రాష్ట్రంలో కూడా ఎర్పడే ప్రమాదం వుందని ఆయన అన్నారు. ఈ దృష్ట్యా ప్రజలకు వాస్తవ విషయాలను తెలియజేసి వారిని మేల్కొల్పవలసి ఆయన సర్వజన కర్తవ్యమని అన్నారు.

కాంగ్రెస్ గూండాలతోపాటు మితవాద కమ్యూనిస్టులు కూడా పోలీసులమీది ఆధారపడి ఎన్నికలలో పాల్గొనడం విచారకరమైన విషయమని అన్నారు.

వామపక్ష శక్తులు బలంగావున్న 150 నియోజకవర్గాలలో బ్యాలట్ పేపర్లు కూడా కాదుపూడు జరిగినట్లు తమకు సాక్ష్యాధారాలు లభించాయని అన్నారు. ఓటింగ్ లెక్కింపులో అన్యాయం జరిగిందని. కొన్ని బ్యాలట్ పెట్టెలకు సీళ్లుకూడా లేవని, ఇన్ని సాక్ష్యాధారాలున్నా తమ పార్టీ కోర్టుకు వెళ్ళకపోవడానికి కారణం ఈ విషయం వెనువెంటనే తేలే విషయం కాదని ఆయన పేర్కొన్నారు.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి పశ్చిమ బెంగాల్‌లో విద్రోహం జరిగిందని, అందువల్ల ప్రజలలో అవిశ్వాసం కూడా పెరిగిందని అన్నారు.

ఎన్నికల అనంతరం కాంగ్రెస్ గూండాలను పంపి మార్క్సిస్టు పార్టీకి చెందిన ట్రేడ్ యూనియన్లను కూడా హస్తగతం చేసుకొనడానికి ప్రయత్నించారని అన్నారు. ఎన్నికల అనంతరం మార్క్సిస్టు కార్యకర్తలను 38 మందిని హత్యచేయడం జరిగిందని ఆయన వెల్లడించారు.

ఇతర వామపక్షాల సహకారంతో ఇప్పటికైనా తమ పార్టీ కాంగ్రెస్‌ను ఎదుర్కొనుటకు సిద్ధంగా వున్నది అని అన్నారు. పశ్చిమ బెంగాల్ ఎన్నికలలో జరిగిన అత్యాచారాలపై అన్ని భాషలలోను పుస్తకాలను ప్రచురించగలమని శ్రీ జ్యోతిబసు వెల్లడించారు.

తొలుత వక్షణ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ అయితా రాములు స్వాగతం చెప్పారు.

సమావేశానికి శ్రీ మోటూరి హనుమంతరావు అధ్యక్షత వహించారు.

పొలిటి బ్యూరో సభ్యుడు శ్రీ మాకినేని బసవపున్నయ్య కూడా ప్రసంగించారు.

"నల్లగొండ జిల్లాను కరవుప్రాంతంగా ప్రకటించాలి"

జిల్లా కాంగ్రెసు కార్యవర్గం సమావేశం విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 8—నల్లగొండ జిల్లా కాంగ్రెసు కార్యవర్గ సమావేశం ప్రెసిడెంటు శ్రీ చదగొల్ల రెడ్డి అధ్యక్షతన సమావేశమై గత మూడు సంవత్సరాలుగా జిల్లాలో వర్షాలు లేక, పంటలు పండక, ఏకు గ్రామం కూడా లేక, ప్రజలకు మంచినీరు దొరకక ప్రజలు చాలా బాధపడుతున్నారని, ఈ గడ్డు పరిస్థితిని పరిశీలించి, జిల్లాను కరవు ప్రాంతంగా ప్రకటించాలని ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

కంబోడియా రాజధాని నాంఫెన్‌కు 20 కిలోమీటర్ల దూరంలో కమ్యూనిస్టు దళాలు ప్రభుత్వదళాలకు మధ్య సంఘర్షణ జరిగింది.

కోర్టులలో పెద్దఎత్తున పేరుకొనిపోయిన కేసులు

పన్నుల విషయంలో వివాదాలకు ప్రత్యేక న్యాయస్థానాలు అవసరమని పాదక్ సూచన

న్యూఢిల్లీ, మే 7—

న్యాయశాస్త్ర రంగంలో అత్యవసర సమస్యల పరిష్కారానికి పెక్కు సంస్కరణలు అవసరమని ఉపరాష్ట్రపతి శ్రీ జి. ఎస్. పాథక్ నేడు సూచించారు.

పన్నుల విధింపుకు సంబంధించిన కేసులు లాంటి ప్రత్యేక తరహా కేసులపై విచారణ జరపడానికి ఆందోళన గురించే విధంగా న్యాయస్థానాలలో కేసులు విచారణ జరుగకుండా పేరుకొని పోతున్నందుకు, పరిష్కారం కావడంలో విపరీతమైన ఆలస్యం జరుగుతున్నందుకు హైకోర్టు పర్యవేక్షణలో కాకుండా ప్రత్యేక తరహా న్యాయస్థానాలను నెలకొల్పవలెనని ఆయన సలహా ఇచ్చారు.

ఉపరాష్ట్రపతి శ్రీ పాథక్ న్యాయవాద వృత్తిలో 47 సంవత్సరాల అనుభవం వుంది.

ప్రతి కేసుకు ఒకేసారి అప్పీలు చేసుకొనే అవకాశం వుండాలని, ఎన్నిసార్లు పడితే అన్నిసార్లు అప్పీలు చేసుకొనేదానికి అవకాశం వుందిరాదని ఆయన సలహా ఇచ్చారు.

కేసుల్లో రిటేనేసి వ్యాయం చేయకుండుకొనే ప్రయత్నంలో ఉన్నత స్థాయి న్యాయస్థానాలను దుర్వినియోగం చేసుకొనని ఏర్పాటు కనుగొనాలని కూడా ఉపరాష్ట్రపతి సలహా ఇచ్చారు.

మోతిలాల్ నెహ్రూ స్మారకోపన్యాసం గావిస్తూ ఆయన అలా అన్నారు.

పూర్తిగా తన వ్యక్తిగత స్థాయిలో మాత్రమే ఈ అభిప్రాయాలు తెలియజేస్తున్నట్టు శ్రీ పాథక్ వివరించారు.

పట్టణాలలో కేంద్ర ప్రభుత్వ ఆస్తులపై పన్నుల విధింపు

ముఖ్యమంత్రికి మునిసిపల్ పాలక పక్షం విజ్ఞప్తి

విశాఖపట్నం, మే 8— పట్టణంలోని కేంద్ర ప్రభుత్వ ఆస్తులపై పన్నులను చెల్లించాలని కోరుతూ విశాఖపట్నం మునిసిపాలిటీ పాలకపక్షమైన ప్రోగ్రెసివ్ పార్టీ అధ్యక్షులు శ్రీ సూర్యారావు ముఖ్యమంత్రికి ఇటీవల విజ్ఞప్తిపత్రం సమర్పించారు.

నగర అభివృద్ధి, మౌలికసౌకర్యాలు అమలు, వస్తున్నవున్న సౌకర్యాల నిర్వహణ మొదలైన కార్యక్రమాలు ధరలపెంపువల్ల కుదరకుండాపోతున్నాయని అయన పేర్కొన్నారు. పట్టణంలో ఎక్కువభాగం కేంద్ర ప్రభుత్వ సంస్థలతో నిండిపోయిన కారణంగా, అవి పన్నులు చెల్లించవలసిందే అయిన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం కష్టమని అయిన అన్నారు.

ఈ కారణంచేత రాష్ట్ర ప్రభుత్వం పై సమస్యపై కేంద్రంతో చర్చించి కొన్ని అత్యవసర పనులు అమలుకు ప్రత్యేక గ్రాంటుగా అయిదు కోట్ల రూపాయలు పొందాలని శ్రీ సూర్యారావు కోరారు.

వనస్పతి ధర కిలోకు పది పైసల తగ్గింపు

న్యూఢిల్లీ, మే 7—కడచిన కొద్దివారాలుగా వెరుపెనగ ధరలు పడిపోయినప్పటికీ వనస్పతి ధరలు అన్ని మండలాలలోను కిలోకు పది పైసలు తగ్గించారు.

వంద ఉద్యోగాలకు 30 వేల దరఖాస్తులు

న్యూఢిల్లీ, మే 7— పబ్లిక్ రంగంలోని పిండిగేట్ ట్యాంకిలో సుమారు వంద ఉద్యోగాలకు 30 వేల దరఖాస్తులు వచ్చాయి.

ఆ ఉద్యోగానికి హయ్యర్ సెకండరీ కనీస అర్హతగా వుండాలని ట్యాంకి నిర్ణయించింది. అయితే వచ్చిన దరఖాస్తులలో సుమారుగా 30 శాతం గ్రాడ్యుయేట్స్, కొందరు పోస్టు గ్రాడ్యుయేట్స్ దాఖలు చేసినవి.

మొత్తంలో సగం కంటె తక్కువ మంది బాలికలు దరఖాస్తు చేశారు.

వరంగల్లు జిల్లాలో 83 హరిజన కాలనీల నిర్మాణం

కలెక్టర్ వివరణ

వరంగల్లు, మే 8—వరంగల్లు జిల్లాలో ఈ సంవత్సరం 83 హరిజన కాలనీలను నిర్మించే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టరు శ్రీ కె. మాధవరావు నిన్న ఇక్కడి ఆంధ్రజ్యోతి ప్రతినిధికి తెలిపారు.

ఈ కాలనీలలో 2,807 ఇళ్ళను నిర్మించడం జరుగుతుందన్నారు. రెండు (ఇళ్ళు) కాలనీల నిర్మాణం పూర్తిఅయినదని, వాటిలో ఇండ్లను హరిజనులకు కేటాయించడం మిగిలివున్నదని కలెక్టరు చెప్పారు.

10 కాలనీలలోని సుమారు 624 ఇళ్ళ నిర్మాణం పూర్తికావస్తున్నదని, ఈ నెలాఖరుకు వాటిని హరిజనులకు ఇవ్వడానికి ఏర్పాట్లు జరుగుతాయని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఈ నెలలో వరంగల్లు జిల్లాలోని హరిజనులకు మరో 1500 ఇళ్ళు కేటాయిస్తూ, వీటి నిర్మాణానికి 27 లక్షల రూపాయల మొత్తం ఖర్చు అవుతుందని వరంగల్లు కలెక్టరు శ్రీ మాధవరావు పేర్కొన్నారు.

రు. 79.92 లక్షల ఖర్చుతో హరిజనకాలనీల నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, ఈ కాలనీల నిర్మాణానికి ఇంతవరకు రు. 13.71 లక్షలు వెచ్చించడం జరిగిందని, వచ్చే నవంబర్ నెలాఖరుకు జిల్లాలో హరిజన కాలనీల నిర్మాణం పూర్తి అవుతుందని, ఆ తర్వాత కాలనీలలోని ఇళ్ళను హరిజనులకు ఇస్తారని అన్నారు.

ప్రధాని ఇందిరా గాంధి ఢిల్లీ పునరాగమనం

న్యూఢిల్లీ, మే 7— ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి కొసామిలో రెండు రోజులు విశ్రాంతి తీసుకొని నేటి సాయంత్రం ఇక్కడకు తిరిగి వచ్చారు.

చర్మ వ్యాధులు

ఆర్. శంకరనారాయణన్, బి.ఎ., బి.ఎల్.,

సిద్ధవిధానంలో విస్తృత పరిశోధనలు కావించి ఎగ్జిమా, దద్దుర్లు పొట్టులు, రసికారుడు, ప్సోరిసిస్, (స్కూల్ పార్శ్వేవన్), స్పర్శజ్ఞానం లేకపోవుట, నల్లమచ్చలు యింకా యితర దీర్ఘ దర్మవ్యాధులకు విశిష్టమైన చికిత్సలను కనిపెట్టారు. రోగులు ఆయనను ఈ క్రింది కేంద్రాలలో కలుసుకొని మందులు తీసుకోవచ్చు.

గమనిక: ఆయనను కలుసుకోలేని రోగులు తమ వ్యాధి వివరాలను ఇంగ్లీషులో వ్రాసి, మందులను పోస్టుద్వారా తెప్పించుకోవచ్చు.

హైద్రాబాద్	:	10 & 11.	తాజ్‌మహల్ హోటల్, కింగ్‌కోఠి రోడ్.
విజయవాడ	:	12.5.72.	మోడరన్ కేఫ్, గవర్నరుపేట.
మచిలీపట్నం	:	13.5.72.	ఇంద్ర భవన్.
తాడేపల్లిగూడెం	:	14.5.72.	శాంతి నివాస్ హోటల్.
కాకినాడ	:	15.5.72.	ఉడిపి లాడ్జి,
రాజమండ్రి	:	16.5.72.	శాంతి నివాస్ లాడ్జి.
విశాఖపట్నం	:	17.5.72.	హోటల్ ఓటీ.
గుంటూరు	:	19.5.72.	ఉడిపి శ్రీకృష్ణ భవన్.
చీరాల	:	20.5.72.	జీవన్ లాడ్జి.
ఒంగోలు	:	21.5.72.	హోటల్ అబిలాష్.
నెల్లూరు	:	22.5.72.	కోమల లాడ్జి.
తిరుపతి	:	23.5.72.	హోటల్ భీమాస్

Ananda Vaidyasalai,
PALANI, (Tamil Nadu)

భూసంస్కరణల అమలులో పార్టీలో కొందరి అవరోధం

కాంగ్రెసు సోషలిస్టు ఫోరం ఎం. పి. ల సమావేశంలో నిశిత విమర్శ

న్యూఢిల్లీ, మే 7—

భూ సంస్కరణలకు సంబంధించి పార్టీ విధానాల అమలులో కొందరు అడ్డంకులు గందరగోళం సృష్టించడానికి యత్నిస్తున్నారని కాంగ్రెసు సోషలిస్టు ఫోరమ్‌కు చెందిన పార్లమెంట్ సభ్యులు విమర్శించారు.

కాంగ్రెసు కార్యకర్తలలో అత్యధిక సంఖ్యాకులు పార్టీ ఎన్నికల వాగ్దానాలను తక్షణమే సమర్థంగా అమలుజరపాలని అభిలషిస్తున్నారని, అయితే, దీన్ని సమ్ము చేయడానికి కొంతమంది యత్నించడంపట్ల ఆందోళన వ్యక్తపడుతూ ఈ సమావేశం ఒక తీర్మానం ఆమోదించింది.

ఈ తీర్మానాన్ని శ్రీ అమృత సహకా ప్రతిపాదించగా, సుదీర్ఘమైన చర్చ అనంతరం ఆమోదించారు. చర్చలో శ్రీయుతులు వి. అరి, దుత్, సత్‌పాలి కపూర్, కె. పి. ఉన్ని కృష్ణన్, పి. వి. నాథ్, వి. కె. దాస్ చౌధురి, వయలార్ రవి పాల్గొన్నారు. సమావేశానికి ప్లానింగ్ శాఖ సహాయ మంత్రి శ్రీ మోహన్ ధారియా అధ్యక్షత వహించారు

భూసంస్కరణలకు ప్రాతిపదికగా ఎకరానికి రెండు పంటలు పండించే భూమిని లేదా ఏడాది పొడవూ ఇరిగేషన్ వసతులున్న భూమిని తీసుకొనాలని కోరారు. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు భూసంస్కరణను అమలుపరచాలని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

భూకమతాల పరిమితికి సమర్థంగా అమలుజరపాలంటే భూముల విక్రయం, బదిలీలు, తనఖాలు చెల్లవని ప్రకటించాలని కూడా ఈ సమావేశం తన తీర్మానంలో పేర్కొన్నది.

భూకమతాల పరిమితికి సంబంధించిన కాపనాలు, వాటి అమలును గురించి ఎప్పటికప్పుడు ఒక పరిశీలన సంస్థను కూడా ఏర్పరచాలని కూడా ఆ తీర్మానం కోరింది.

భూ కమతాల పరిమితికి కాపనాలు సమర్థంగా అమలు జరిగేట్లు చూడడానికి భూమి దుస్వాధీనానికి తగు ఆర్థిక సహాయం చేయడానికి గ్రామీణ ప్రజలలో ఉద్యమం ప్రారంభించాలని కాంగ్రెసువాదులకు ఈ సమావేశం విజ్ఞప్తిచేసింది

"యుద్ధ విస్తరణకు అమెరికాదెబ్బాత్త"

హనోయ్ పత్రిక ఆరోపణ

హాంకాంగ్, మే 7—వియత్నాంలో యుద్ధ విస్తరణకు అమెరికా బాధ్యురాలని ఉత్తర వియత్నాం వార్తాపత్రిక వ్యాఖ్యానించింది. అమెరికాకు వ్యతిరేకంగా దక్షిణ వియత్నాం విమోచన సంఘటనలో తమ సంప్రదాయాన్ని పునరుద్ధాటించారు

దీనివి పూర్వ ఫ్రెంచిసామ్రాజ్య వాదుల 18 వ వార్షికోత్సవం సందర్భంలో వ్రాసిన సంపాదకీయంలో ఆ పత్రిక పై విధంగా పేర్కొన్నది.

వియత్నాంలో ఓడిపోయినప్పటికి నిక్సన్ ప్రభుత్వం యుద్ధ విస్తరణకు, సైనిక దుస్సాహిక చర్యలకు దిగిందని ఆ పత్రిక పేర్కొన్నది.

కేంద్ర ప్రభుత్వ పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగాలు

ముఖ్యమంత్రి వివరణ

విశాఖపట్నం, మే 8— కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పరిశ్రమలలో స్థానికులకు ఉపాధి సౌకర్యాలు కలుగజేయడానికి అవసరమైన చర్యలు తీసుకున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఇటీవల ఇక్కడి బహిరంగ సభలో ప్రసంగిస్తూ అన్నారు.

ఇటువంటి ప్రయత్నమే విశాఖపట్నంలో కూడా చేయాలని ఆయన అన్నారు. ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజి కార్యాలయాలలో నమోదు చేయించుకోవడానికి నూతన పద్ధతులు ప్రవేశపెడుతున్నామని, ఈ పద్ధతివల్ల ఇతర రాష్ట్రాలవారు స్థానికులుగా ఎక్స్ఛేంజిలలో నమోదుకావడాన్ని నిరోధించవచ్చునని ఆయన అన్నారు.

కొందరు పారిశ్రామికవేత్తలు తమ ప్రాంతం నుంచి జనరల్ మేనేజరువరకు అయితే రాష్ట్రాల వ్యక్తులను నియమిస్తున్నందుకు ఆయన విచారం వ్యక్తపరిచారు, అందువల్ల తీవ్ర పరిస్థితులు ఏర్పడితాయని శ్రీ నరసింహారావు హెచ్చరించారు.

హైదరాబాద్ పాతబస్తీలో మహిళా కళాశాల

ముఖ్యమంత్రికి ప్రతినిధివర్గం విజ్ఞప్తి

హైదరాబాద్, మే 8— హైదరాబాద్ పాతబస్తీలో విద్యార్థులకు వీలుగా మహిళా కళాశాలను ప్రారంభించడానికి అన్వర్-ఉల్-ఉలూమ్ కాలేజి మేనేజిమెంట్‌కు అనుమతించవలసిందని నల్లగొండ పట్టుదలగల ఒక ప్రతినిధివర్గం ముఖ్యమంత్రిని కోరింది.

ఈ ప్రతినిధి వర్గానికి విద్యాశాఖ నాయకుడు జపాలాలీషా నాయకత్వం వహిస్తున్నారు. ఆయనతోపాటు ఎం. విష్ణువర్ధనరెడ్డి, పయ్యాడ్ ముక్తార్ హుస్సేన్, మోహనరెడ్డి కూడా వున్నారు.

పాతబస్తీలో జన సంకీర్ణత హెచ్చుగా వున్నా ఉన్నత విద్యకు-ముఖ్యంగా, బాలికలకు అవకాశం లేదని, అన

ప్రైవేటు కాలేజీలకు గ్రాంటుల విడుదల

ప్రస్తుత విధానాన్ని పునఃపరిశీలన చేయాలని ప్రభుత్వంయోచిస్తున్నట్టు శ్రీరాజగోపాల్ వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మే 7—

ప్రయివేటు ఎయిడెడ్ కళాశాలలో విద్యాప్రమాణాల స్థాయి దెబ్బతినకుండా, ఆ కళాశాలల పాలక వర్గాలకు గ్రాంటు నిర్ణయించడం, విడుదల చేయడం మొదలైన వాటికి ప్రస్తుతం అనుసరిస్తున్న పద్ధతులను క్షుణ్ణంగా పునః పరిశీలించే విషయాన్ని రాష్ట్రప్రభుత్వం యోచిస్తున్నది.

రాష్ట్ర ప్రభుత్వానికి విద్యా వివయిక సంహారాదాన, ఉన్నత విద్యాశాఖ డైరెక్టరు అయిన శ్రీ ఎం. వి. రాజగోపాల్, ప్రభుత్వం చెల్లింపగలవని హామీ ఇచ్చిన డబ్బుకి చెల్లింపుగల స్తోమతు లేని వదుపు ఎడం పెరిగేట్లు అనుమతించడంవల్ల ఉన్నత విద్యకు సంబంధించినమేరకు తీవ్రమైన పరిణామాలు ఎర్పడగలవని హెచ్చరించారు.

సంస్కృత విశ్వవిద్యాలయం ప్రతిపాదన

రాష్ట్రంలో సంస్కృత విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన, ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తున్నదా అయితే సాధారణ విశ్వవిద్యాలయాలకు భిన్నంగా సంస్కృత విద్యాలయం ప్రత్యేక పాత్రను గుర్తించి ప్రభుత్వం సంతృప్తి పరిచేట్లు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందని శ్రీ రాజగోపాల్ చెప్పాడు.

ఈ పథకాన్ని త్వరలో హైదరాబాద్‌లో నిర్వహిస్తారని ఆయన చెప్పాడు.

సంస్కృత విశ్వవిద్యాలయం ప్రధాన లక్ష్యం, ఎయోజనం, కోర్సులు, బోధన భాష మొదలైన విషయాలపై వివరంగా ఈ సమావేశం అభిప్రాయాలు వెల్లడింపగలదని ఆశిస్తున్నట్లు శ్రీ రాజగోపాల్ చెప్పాడు

భాగల్పూర్ జెయిల్‌లో కాల్పులు

తొమ్మిదిమంది మరణం

పాట్నా, మే 8— నేడు భాగల్పూరు సెంట్రల్ జెయిల్ దౌష్ట్య చర్యలకు దిగిన ఖైదీలను అదుపులో పెట్టడానికి పోలీసులు కాల్పులు జరపగా కనీసం తొమ్మిదిమంది ఖైదీలు మరణించినట్టు, పెక్కుమంది గాయపడినట్లు ఇక్కడికి అందిన వార్తలు తెల్పుతున్నాయి.

ఖైదీలు కోపోద్రిక్తులై రాళ్ళతో, కర్రలతో తమపై దాడి చేయగా ఆత్మరక్షణ కోసం పోలీసులు కాల్పులు జరిపినట్టు తెలుస్తున్నది.

క్రిమినల్ శిక్షలు అనుభవిస్తున్న ఖైదీలలో కొందరు దౌష్ట్య చర్యలకు దిగగా, వారిని అదుపులో పెట్టడానికి సెంట్రల్ రిజర్వు పోలీసును రప్పించినట్టు తొలి వార్తలు తెల్పుతున్నాయి.

తంతి — తపాలా శాఖ

మద్రాసు మరియు విజయవాడల మధ్య కోయాక్సియల్ కేబిల్ వేయుటకు కెబిలీ డ్రెంచిని ఎక్స్‌కావేటింగ్ కొరకు సీలువేసిన టెండర్లు డివిజనల్ ఇంజనీర్, టెలిగ్రాఫ్ అడ్వాన్సు కేబిల్ డివిజన్, 4.వి, వల్లియమ్మాళ్ రోడ్, మద్రాసు-7 వారిచే కోరబడుచున్నవి. టెండరు ఫారములు డివిజనల్ ఇంజనీర్ టెలిగ్రాఫ్, కోయాక్సియల్ కెబిల్ ప్రాజెక్టు 4-వి. వల్లియమ్మాళ్ రోడ్, మద్రాసు-7 వారి నుండి 25-5-72 లోపు పొందవచ్చును. davp /10(113)/72

టెండరు నోటీసు

మేనేజరు, సమీకృత పాల సరఫరా పథకము, విశాఖపట్టణము-10 వారిచే పాల కేంద్రములనుండి డైరీ వారమునకు అవసరము, సాయంత్రం లారీలో పాలు రవాణా చేయుటకు సీలువేయబడిన టెండర్లు ది 23-5-72 మధ్యాహ్నము 3 గం॥ వరకు స్వీకరింపబడును.

టెండరుఫారము, షరతులు ఒకసెట్ పై నుదహరించిన మేనేజరు వారి కార్యాలయం నుండి రు.15 చొ॥ చెల్లించి కార్యాలయం పనిచేయు దినములో కార్యాలయం పని చేయు కాలమందు పొందవచ్చును.

టెండర్లు ది 23-5-72 మధ్యాహ్నము గం॥ 3.30 కు॥లకు టెండరుదార్ల సమక్షమున తెరువబడును. టెండరు కలపు చేయుటకుగాని లేదా పాడిగించుటకు గాని, లేదా పూర్తిగా రద్దు చేయుటకు గాని ఈ దిగువ సంతకము చేసిన వారికి పూర్తి అధికారము కలదు.

(సం) వి. రాజగోపాలరాజు,
మేనేజరు.

సమీకృత పాల సరఫరా పథకము,
విశాఖపట్టణం-10.

వర్గీకృత ప్రకటనలు

ఉపాధ్యాయులు కావలెను

మెట్రిక్ పరీక్షకు 1 ఇంగ్లీషు 2 గణితం మరియు సైన్సు బోధించుటకు అనుభవమున్న B.ED. ఉపాధ్యాయులు మే నెల 20వ తేదీలోపం దరఖాస్తులు పంపవచ్చును.

కళ్యాణి విద్యాలయం,
అమీగోల్వేపల్లి-కృష్ణాజిల్లా.

నోటీసు-పాలసీ పోయినది

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
(లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ చట్టం 1956చే ఎస్టాబ్లిష్ కాబడినది)
హైదరాబాద్ డివిజనల్ ఆఫీసు

శ్రీ షేక్ అహమ్మద్ వాజాహత్, తండ్రి పోర్టు ఆఫీసు కాకినాడ వారి జీవితముపై మాచే జారీచేయబడిన నెం. 37784870 దగల పాలసీ పోయినదని మాకు తెలియపర్చబడినది. ఈ తేదీనుండి ఒకనెలరోజులకు పూర్ మాకు అభ్యంతరములు రాలేనియెడల డూప్లికేటు పాలసీ యివ్వబడును.

హైదరాబాద్ (సం) ఆర్. నారాయణన్
తేది 9-5-72 డివిజనల్ మేనేజరు

జడ్జీలకు 'మైలార్డ్' సంబోధన తగునా?

న్యూఢిల్లీ, మే 7 — న్యాయమూర్తులను "మైలార్డ్" అని సంబోధించాలా?

అలా సంబోధించడం న్యాయస్థానాలకు వ్యవస్థలోని న్యాయశాఖ సంప్రదాయమని ఉపరాష్ట్రపతి శ్రీ పాఠక్ భావించాడు.

భారత రాజ్యాంగం లోపలిస్తు ప్రజాస్వామ్య రిపబ్లిక్ స్థాపనకు అవకాశం కల్పించింది కనుక ఈ రకం సంబోధన ఆయా దాస్థానికి విరుద్ధంగా వున్నదనియనుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ శాసనమండలికి ద్వైవార్షిక ఎన్నికలు

జూన్ 17 వ తేదీన

న్యూఢిల్లీ, మే 8— ఆంధ్రప్రదేశ్ శాసన మండలికి పట్టభద్రుల స్థానిక సంస్థల నియోజక వర్గాలనుంచి ద్వైవార్షిక ఎన్నికలు జూన్ 17 వ తేదీన జరుగుతాయి.

ఆ నియోజక వర్గాలకు చెందిన పట్టభద్రుల పనిచేసే కాలపరిమితి జూన్ 30 వ తేదీతో ముగుస్తుంది.

అధికార రీత్యా ప్రకటించిన కార్యక్రమం ప్రకారం నామినేషన్లకు ఆఖరు తేదీ మే 23 కాగా మరుసటిరోజు స్క్రూటినీ జరుగుతుంది, నామినేషన్ల ఉపసంహరణ గడువు 26 వ తేదీ ముగుస్తుంది.

తూర్పు గోదావరి, చిత్తూరు, కర్నూలు, పశ్చిమ గోదావరి జిల్లాలలో ఒక్కొక్క జిల్లానుంచి ఇద్దరి చొప్పున అనంతపురం, కడప జిల్లాలనుంచి ఒక్కొక్కరిని శాసన మండలికి ఎన్నుకొనవలసి వుంటుంది.

పాకిస్తాన్ యుద్ధ ఖైదీల మార్పిడి

37 మంది రావల్పిండి రాక

రావల్పిండి మే 8— గాయపడిన, అస్వస్థులుగా వున్న 37 మంది పాకిస్తాన్ యుద్ధ ఖైదీలు ఇండియా నుంచి వేడిక్కడకు వచ్చారు వారిని అంతర్జాతీయ రెడ్‌క్రాస్ విమానంలో ఇక్కడికి తెచ్చారు.

ఈ ఖైదీల మార్పిడిని అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ మధ్య వర్తిగా పరిశీలించారు.

అగ్రకులాలచే మొత్తం గ్రామం బహిష్కరణ

పూనా, మే 7— మహారాష్ట్రలో జరుగుతున్న జిల్లా పరిషత్ ఎన్నికలలో అగ్రవర్ణానికి చెందిన అభ్యర్థితో హరిజన అభ్యర్థి పోటీచేస్తున్నందుకు ఇక్కడకు 160 కిలోమీటర్ల దూరంలో వున్న బవడా గ్రామం కడచిన శుక్రవారం నుంచి అక్షరంగాను సామాజికంగాను బహిష్కరింపబడింది.

ఈ విషయాన్ని పూనా మేయర్ శ్రీ ఎస్. ఎ. దభాడే నేడు ప్రకటించాడు.

శ్రీ సంజీవయ్య స్మృతికి మొత్తం జాతి శ్రద్ధాంజలి

(1 వ పేజీ తరువాయి)

ఇందిరా గాంధి ప్రకటించారు. "ఆయనమృతి పార్టీకి, దేశానికి, వ్యక్తిగతంగా నాకు ఎంతో నష్టం" అన్నారామె.

"అస్వస్థులై కొలుకుంటున్న సమయంలో మృత్యువు కర్కశంగా ఆయనను మనల నుంచి దూరం చేసింది. ఆయన వ్యక్తిగత ఆకస్మికంగా ముగిసిపుకు రావడం విచారకరం"అని శ్రీమతి గాంధి అన్నారు.

అధికారంలో వున్నప్పటికీ, లేకపోయినప్పటికీ శ్రీ సంజీవయ్య ఎంతో హాందాగా వ్యవహరించేవారని ప్రధాని కీర్తిస్తూ లేఖ రాశారు.

"విస్మయకర వార్త"

శ్రీ శాస్త్రి: "అత్యంత విషాదకర, విస్మయకర వార్త. అస్వస్థులై వున్నారనే గాని, ఇంతత్వరలో దుర్వార్త వినాల్సి వస్తుందని అనుకోలేదు. ఆయన సమర్థుడైన పరిపాలకుడు. ఆయన మృతి పూరించలేని వెలితిని కలిగిస్తుంది".

"సంక్షోభాలనుంచి కాపాడిన మనీషి"

"కాంగ్రెస్‌కు ఎంతో కాలంగా సేవచేస్తున్న శ్రీ సంజీవయ్య, పార్టీలో ఎన్నో సంక్షోభాలు తలెత్తినా, దార్శనికత స్వీకరించి, పార్టీని నడిపించినవారు"ని మధ్యప్రదేశ్ పి. సి. సి. ఉపాధ్యక్షుడు శ్రీ గౌరమోర్మ్ సంతాపం ప్రకటించాడు.

ఆయన పౌరధర్మంలో పార్టీ వేగంగా ఉత్సాహంతో ప్రజాస్వామిక పోరవిశాలం వైపుకు ముందడుగు వేసినదని ఆయన అన్నాడు.

శ్రీ కె. కె. షా "అత్యంత దురదృష్టకరం. విషాదకరం పండితుడు, చిత్తశుద్ధి కల వ్యక్తి. అరమరికలు లేని విశ్వసనీయ మరియు అంకితమైన వ్యక్తి. ఆరోగ్యకరమైన ప్రజా జీవితపు మార్గాలను అనుసరించిన వ్యక్తి."

"అధికార వ్యామోహంలేని విశిష్ట వ్యక్తి"

పాత కాంగ్రెస్ నాయకుడు శ్రీ ఎస్. కె. పాటిల్ వ్యాఖ్యానిస్తూ "స్వరాజ్య రీత్యా ఆయన మంచి వ్యక్తి కొంతకాలంగా అధికారం ప్రాబల్యాలకోసం అనుసరించే రాజకీయాలలో ఆయనకు పాత్రవున్నా, ఆయన ఎన్నడూ అధికారదాహంకల వ్యక్తి కాదు. తాను పనిచేసిన చోటల్లా మిత్రులను సంపాదించుకొన్న వ్యక్తి ఆయన."

కేరళ మాజీ మంత్రి శ్రీ ఉమర్‌కోయా ఒక ప్రకటనచేస్తూ, "యువతరంలో ఉత్సాహం పురిగొల్పిన విన్నాణి సేవాదాతకి శ్రీ సంజీవయ్య ఒకరుడని చిత్రాడు" అని శ్రద్ధాంజలి ఘటించాడు.

"మన నాయకులలో ఆయనొక మచ్చలేని హరిజనులకు ఆయన మృతి పూరించలేని నష్టం తెచ్చిపెట్టింది.

శ్రీ కరుణానిధి సంతాపం

శ్రీ సంజీవయ్య మృతి దేశానికి ఎంతో నష్టమని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి శ్రీమతి సంజీవయ్యకు పంపిన సంతాపసందేశంలో తెలిపారు.

బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రజనీపటేల్, మైసూరు ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్, ఎం. పి. సి. ప్రెసిడెంట్ శ్రీ రంగినాథ్ ప్రధాన కార్యదర్శి రాజేంద్రదాస్ జాగీర్దార్ ప్రభృతులు తమ సంతాపం ప్రకటించారు.

రాష్ట్రపతి గిరి సంతాపం

శ్రీ సంజీవయ్య మరణంపట్ల రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడు సంతాపం ప్రకటించారు.

శ్రీమతి సంజీవయ్యకు ఆయన ఒక సందేశం పంపుతూ ఇలా చెప్పారు.

"విద్యార్థి దశనుంచి శ్రీ సంజీవయ్య నాకు తెలుసు, విశుద్ధమైన వర్గాల ప్రయోజనాలకోసం చిత్తశుద్ధితో పని చేసిన వ్యక్తి కోసం విలపిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వున్నా, కేంద్ర మంత్రిగా వున్నా ఆయన వ్యక్తిత్వం రూపొందించుకున్న వ్యక్తి. ఉన్నత స్థానంలో వున్న ఆయన ఇంత ఆకస్మికంగా జీవితం చాలించడం విషాదకరం.

ఉప రాష్ట్రపతి శ్రీ పాఠక్ ఒక సందేశం పంపుతూ, సంజీవయ్య గొప్ప దేశభక్తుడు, స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నవారు. పరిపక్వత గల నాయకుడు" అన్నాడు.

శ్రీ భక్తవత్సలం సంతాపం

తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం ఒక ప్రకటన చేస్తూ శ్రీ సంజీవయ్య మృతి "దేశానికి, కాంగ్రెస్ పార్టీకి తీరని నష్టం" అన్నాడు.

యువకుడుగా వున్నప్పుడే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగాను, కాంగ్రెస్ అధ్యక్షుడిగా వున్న సమయ శ్రీ సంజీవయ్యతో పరిచయం కలిగిందని ఆయన అన్నాడు.

శ్రీ సంజీవయ్య ఆంధ్రలోనే గాక, తమిళనాడులోకూడా పదుకుండిగల రాజకీయ నాయకుడు అన్నాడు.

ఆచార్య ఎన్. జి. రంగా సంతాపం

పొన్నూరు, మే 8— ఆచార్య ఎన్. జి. రంగా శ్రీ దామోదరం సంజీవయ్య ఆకస్మిక అకాల మృతికి గాఢ సంతాపం తెలుపుతూ ఒక ప్రకటనచేశారు.

సంజీవయ్య మృతివల్ల దేశం ఒక ఉత్తమ వ్యక్తిని పరిపాలనా దక్షుని కోల్పోయినట్లు ఆచార్య రంగా ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీ సంజీవయ్య బాల చిన్న వయస్సులో మరణించారని ఆయన అన్నారు, వ్యక్తిగతంగా ఒక ఆప్తమిత్రుని కోల్పోయినట్లు భావిస్తున్నానని ఆచార్య రంగా తెలిపారు.

ఆయన స్నేహశీలి అని అన్నారు. కపులను తెలుగు సాహిత్యాని మూసలను ఎంతగానో ప్రోత్సహించారని ఆచార్య ఎన్. జి. రంగా తెలిపారు. శ్రీ సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగాను కేంద్ర మంత్రిగాను దేశ ప్రజలకు చేసిన సేవలను ఆయన వర్ణించారు. శ్రీ సంజీవయ్య మద్రాసు రాష్ట్ర ప్రభుత్వ పౌరసరఫరాల శాఖలో పనిచేస్తుండగా ఆయనను అక్కడ నుంచి రాజకీయాలలోకి తీసుకువచ్చి రాజ్యాంగ పరిషత్తు సభ్యుడుగా ఢిల్లీ పంపే గౌరవం తనకే దక్కిందని శ్రీ రంగా వ్రాస్తూ శ్రీ సంజీవయ్య దేశానికి ప్రజలకు చేసిన సేవలను పేర్కొని ఆయన సేవాపరిరక్షకి జోహార్లు అర్పించారు.

శ్రీ రఘురామయ్య శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, మే 8— కేంద్ర ప్రభుత్వం మాజీ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కె. రఘురామయ్య కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య మృతికి తన సంతాపం తెలిపారు.

ఆయన మృతివల్ల ఎర్పడిన ఖాళీని పూరించడం కష్టమని ఆయన అన్నాడు. ఆయన మృతి మొత్తం దేశానికి-ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు తీరని నష్టం కలిగించింది. ఆయన దళిత ప్రజలకు ఒక కల్పతరువు దళిత ప్రజా సంక్షేమం కోసం ఆయన ఎంతో కృషి చేశాడు.

ఇందిరా గాంధి నాయకత్వంలో ఎన్నో సమస్యలు పరిష్కారానికి ఆయన అంకితభావాన్ని చేశారు. ఆయన అజాతశత్రువు. ఆయన ఎన్నెన్నో విలువైనవి, ఎవరి మనస్సు నొప్పించకుండా ఎటువంటి గడ్డు సమస్యలనైనా సులభంగా పరిష్కరించేయగల తత్వం ప్రకాశాలి.

ఈనాటి సమాజ స్థాపనకు ఇందిరా గాంధికి చేయూత నిచ్చి ఎంతో ఆప్రాయంగా దేశాన్ని ముందుకు నడిపిస్తున్న ఈ తరుణంలో ఆయన మరణించడం దేశ ప్రజలకు, ప్రత్యేకంగా దళిత ప్రజలకు తీరని లోటు.

దేశ ప్రజలు ప్రశాంతంగా వున్న పాంధిక అశాంత అసమానతలను తొలగించాలన్నదే ఆయన కోర్కె. ఈ కోరికను నెరవేర్చి మనం ఆయన ఆత్మశాంతికి కృషి చేయాలి. ఆయన మరణం వల్ల దుఃఖ సముద్రంలో మునిగివున్న ఆయన కుటుంబ సభ్యులకు నా హార్దిక సానుభూతి.

"ప్రముఖ సోషలిస్టు"

శ్రీ సంజీవయ్య దళిత వర్గాల ధాంపియన్ అని కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య వర్ణించారు. ఆయన ప్రముఖ సోషలిస్టని, ప్రజలకోసం, ప్రత్యేకించి అంటరాని వర్గాల సేవకోసం శ్రీ సంజీవయ్య తమ జీవితం అంకితం చేశారని శ్రీ అంజయ్య తమ సందేశంలో తెలియజేశారు.

కొద్ది రోజులక్రితం తాను రిక్షా వెళ్ళిన సమయం శ్రీ సంజీవయ్యతో గడిపిన సంభాషణ జరిపానని. చాలా ఉత్సాహంగా వున్నారని. ఇంత తొందరగా పోతారని తాను ఊహించలేదని ఆయన అన్నాడు. శ్రీ సంజీవయ్య కుటుంబానికి తమ హృదయపూర్వక సానుభూతిని తెలియజేశాడు.

శ్రీ విజయభాస్కరరెడ్డి సంతాపం

శ్రీ సంజీవయ్య మరణ వార్త తనకు దిగ్భ్రాంతి కలిగించిందని ఆయన సహ విద్యార్థి, మాజీ ఆర్థికమంత్రి శ్రీ కె. విజయ భాస్కరరెడ్డి తమ సందేశంలో తెలియజేశారు.

ఆయన స్వీకరించిన ప్రతి పదవిని, హుందాగాను, సమర్థతతోను నిర్వహించారని శ్రీ రెడ్డి చెప్పాడు. కర్నూలులోని హరిజనులకు, బలహీనవర్గాలకు పెద్దదిక్కని శ్రీ లక్ష్మణదాస్ పేర్కొన్నారు.

బోయిగుడాలో శోకచ్ఛాయలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 8— సికింద్రాబాద్ పరిసరాలలోని బోయిగూడా వద్ద వున్న శ్రీ సంజీవయ్య వివాహ భవనం వద్ద గత అర్ధరాత్రి నుంచి శోకచ్ఛాయలు అలముకొన్నాయి. మంత్రులు, కాంగ్రెసు నాయకులు, శాసన సభ్యులు, పరిషత్ సభ్యులతో పాటు ప్రజలు తండోపతండాలుగా ఆ భవనానికి వచ్చి శ్రీ సంజీవయ్య కుటుంబ సభ్యులను పామర్శిస్తున్నారు.

శ్రీ సంజీవయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో ముఖ్యమంత్రి శ్రీ వి. వి. నరసింహారావు ఆయన మంత్రివర్గ సహచరులు, ఎ. పి. సి. సి. అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్ కూడా వున్నారు.

ప్రభుత్వ కార్యాలయాలపై పతాకాల అవనతం

వర్ధిల్లు శ్రీ సంజీవయ్య స్మృతికి గౌరవ చిహ్నంగా రాష్ట్రంలోని ప్రభుత్వ భవనాలన్నిటిపైన జాతీయ పతాకాలను అవనతం చేశారు

రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలన్నింటికి నేడు మూసివేశారు

హైదరాబాద్ స్టాక్ మార్కెట్టు కూడా నేడు మూసివేశారు.

నిద్రలేస్తూనే శ్రీ సంజీవయ్య మరణ వార్త విని హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలలోని ప్రజలు దిగ్భ్రాంతి చెందారు.

ఉదయపు వార్తాపత్రికలు, ప్రజలు రేడియోల వద్ద, టివి మొదలైనవి వద్ద ఆయన భౌతికకాయంపై శ్రీ సుబ్బారెడ్డి పుష్పగుచ్ఛం వుంచాడు.

శ్రీ జైపాల్ రెడ్డి

దేశం అణగారిన తరగతుల కోసం పోరాడుతున్న వీరుని కోల్పోయిందని కాసేపట్లు. పి. సి. సి. మాజీ కార్యదర్శి శ్రీ జైపాల్ తన సంతాప సందేశంలో పేర్కొన్నారు.

శ్రీ ఎల్. లక్ష్మణదాస్ సంతాపం

శ్రీ సంజీవయ్యతో తనకు గత రెండు దశాబ్దాలుగా సాన్నిహిత్యం కలదని ఆయన ఆకస్మిక అకాలమృతి వార్త విని తాను దిగ్భ్రాంతి చెందానని ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాస్ ఒక సంతాప సందేశంలో పేర్కొన్నాడు.

ఆయన మృతివల్ల ఎర్పడిన ఖాళీని పూరించడం కష్టమని ఆయన అన్నాడు. ఆయన మృతి మొత్తం దేశానికి-ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు తీరని నష్టం కలిగించింది. ఆయన దళిత ప్రజలకు ఒక కల్పతరువు దళిత ప్రజా సంక్షేమం కోసం ఆయన ఎంతో కృషి చేశాడు.

ఇందిరా గాంధి నాయకత్వంలో ఎన్నో సమస్యలు పరిష్కారానికి ఆయన అంకితభావాన్ని చేశారు. ఆయన అజాతశత్రువు. ఆయన ఎన్నెన్నో విలువైనవి, ఎవరి మనస్సు నొప్పించకుండా ఎటువంటి గడ్డు సమస్యలనైనా సులభంగా పరిష్కరించేయగల తత్వం ప్రకాశాలి.

ఈనాటి సమాజ స్థాపనకు ఇందిరా గాంధికి చేయూత నిచ్చి ఎంతో ఆప్రాయంగా దేశాన్ని ముందుకు నడిపిస్తున్న ఈ తరుణంలో ఆయన మరణించడం దేశ ప్రజలకు, ప్రత్యేకంగా దళిత ప్రజలకు తీరని లోటు.

దేశ ప్రజలు ప్రశాంతంగా వున్న పాంధిక అశాంత అసమానతలను తొలగించాలన్నదే ఆయన కోర్కె. ఈ కోరికను నెరవేర్చి మనం ఆయన ఆత్మశాంతికి కృషి చేయాలి. ఆయన మరణం వల్ల దుఃఖ సముద్రంలో మునిగివున్న ఆయన కుటుంబ సభ్యులకు నా హార్దిక సానుభూతి.

"ప్రముఖ సోషలిస్టు"

శ్రీ సంజీవయ్య దళిత వర్గాల ధాంపియన్ అని కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య వర్ణించారు. ఆయన ప్రముఖ సోషలిస్టని, ప్రజలకోసం, ప్రత్యేకించి అంటరాని వర్గాల సేవకోసం శ్రీ సంజీవయ్య తమ జీవితం అంకితం చేశారని శ్రీ అంజయ్య తమ సందేశంలో తెలియజేశారు.

కొద్ది రోజులక్రితం తాను రిక్షా వెళ్ళిన సమయం శ్రీ సంజీవయ్యతో గడిపిన సంభాషణ జరిపానని. చాలా ఉత్సాహంగా వున్నారని. ఇంత తొందరగా పోతారని తాను ఊహించలేదని ఆయన అన్నాడు. శ్రీ సంజీవయ్య కుటుంబానికి తమ హృదయపూర్వక సానుభూతిని తెలియజేశాడు.

శ్రీ విజయభాస్కరరెడ్డి సంతాపం

శ్రీ సంజీవయ్య మరణ వార్త తనకు దిగ్భ్రాంతి కలిగించిందని ఆయన సహ విద్యార్థి, మాజీ ఆర్థికమంత్రి శ్రీ కె. విజయ భాస్కరరెడ్డి తమ సందేశంలో తెలియజేశారు.

ఆయన స్వీకరించిన ప్రతి పదవిని, హుందాగాను, సమర్థతతోను నిర్వహించారని శ్రీ రెడ్డి చెప్పాడు. కర్నూలులోని హరిజనులకు, బలహీనవర్గాలకు పెద్దదిక్కని శ్రీ లక్ష్మణదాస్ పేర్కొన్నారు.

మంత్రి శ్రీ బత్తెన సుబ్బారావు జోహార్లు

విజయవాడ, మే 8— సహకార మంత్రి శ్రీ బత్తెన సుబ్బారావు తమ సంతాప ప్రకటనలో ఇలా తెలియజేశారు.

శ్రీ సంజీవయ్యగారి అకాల మరణవార్త దేశ ప్రజలందరిని విషాదసముద్రంలో ముంచివేసింది ఆయన మృతి యావద్భారత దేశానికి తీరని నష్టం కలిగించింది. ఆయన దళిత ప్రజలకు ఒక కల్పతరువు దళిత ప్రజా సంక్షేమం కోసం ఆయన ఎంతో కృషి చేశాడు.

ఇందిరా గాంధి నాయకత్వంలో ఎన్నో సమస్యలు పరిష్కారానికి ఆయన అంకితభావాన్ని చేశారు. ఆయన అజాతశత్రువు. ఆయన ఎన్నెన్నో విలువైనవి, ఎవరి మనస్సు నొప్పించకుండా ఎటువంటి గడ్డు సమస్యలనైనా సులభంగా పరిష్కరించేయగల తత్వం ప్రకాశాలి.

ఈనాటి సమాజ స్థాపనకు ఇందిరా గాంధికి చేయూత నిచ్చి ఎంతో ఆప్రాయంగా దేశాన్ని ముందుకు నడిపిస్తున్న ఈ తరుణంలో ఆయన మరణించడం దేశ ప్రజలకు, ప్రత్యేకంగా దళిత ప్రజలకు తీరని లోటు.

దేశ ప్రజలు ప్రశాంతంగా వున్న పాంధిక అశాంత అసమానతలను తొలగించాలన్నదే ఆయన కోర్కె. ఈ కోరికను నెరవేర్చి మనం ఆయన ఆత్మశాంతికి కృషి చేయాలి. ఆయన మరణం వల్ల దుఃఖ సముద్రంలో మునిగివున్న ఆయన కుటుంబ సభ్యులకు నా హార్దిక సానుభూతి.

శ్రీ పెండేకంటి శ్రద్ధాంజలి

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, మే 8— ఆకస్మికంగా మృత్యువు కబళించిన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యకు నేడు అధికార కాంగ్రెసే గాక, అన్ని పక్షాల నాయకులు, ప్రముఖులు తమ సంతాపం తెలిపారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు లోక్‌సభలో మాట్లాడుతూ దగ్ధితక పడిన గొంతుతో శ్రీ సంజీవయ్య స్మృతికి శ్రద్ధాంజలి ఘటించారు "ఆయన తాత జీవితంలో ఒక ఉజ్వల తారా" అని అభివర్ణించారు.

శ్రీ వి. వి. సుబ్బారెడ్డి శ్రద్ధాంజలి

శ్రీ సంజీవయ్య మృతి దేశాన్నన్నవార్త తనకు దిగ్భ్రాంతి కలిగించిందని ఉప ముఖ్యమంత్రి శ్రీ వి. వి. సుబ్బారెడ్డి నేడు పేర్కొన్నారు.

సమాజంలో అణగారిన ప్రజల సమున్నతికు విద్యాధామంగా కృషిచేసిన మహోన్నతుడని దేశం కోల్పోయిందని ఆయన పేర్కొన్నారు. ఆయన దేశంలో అన్ని తరగతుల ప్రజల ప్రేమాభిమానాలను చూరగొన్న వ్యక్తి అని శ్రీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

ఆయన కీర్తిప్రతిష్ఠలు శిఖరాగ్రానికి చేరుతున్న తరుణంలో నిస్సహాయస్థితిలో మరణించడం దురదృష్టకరమని ఉప ముఖ్యమంత్రి చెప్పారు.

ఆయన చేసిన దేశానికి ఎక్కువ అవసరమైన సమయంలో శ్రీ సంజీవయ్య పోయారని ఆయన అన్నారు. దళిత వర్గాల ఉద్ధరణకు కృషి చేయడం ద్వారానే ఆయన ఆశయాలకు న్యాయం చేకూర్చగలమని ఆ సందేశంలో పేర్కొన్నారు.

శ్రీ శ్రీకృష్ణ సంతాపం

రాష్ట్ర శాసనసభలోని కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీ వి. శ్రీకృష్ణ తమ సందేశంలో శ్రీ సంజీవయ్య మృతి తనకు దిగ్భ్రాంతి కలిగించిందన్నారు. 1952 నుంచి ఆయనతో తనకుగల పరిచయాన్ని తెలియజేసి. ఆయన కుటుంబానికి తమ హార్దిక సానుభూతిని తెలియజేశారు.

శ్రీ వెనిగళ్ళ శ్రద్ధాంజలి

శ్రీ సంజీవయ్య మృతివల్ల దేశం గొప్ప నాయకుని కోల్పోయిందని రాజ్యసభ సభ్యుడు శ్రీ వెనిగళ్ల సత్యనారాయణరావు తమ సంతాప సందేశంలో అన్నారు.

శ్రీ సంజీవయ్య కుటుంబానికి తమ గాఢ సానుభూతిని తెలియజేశారు.

శ్రీ టి. వి. ఎస్. సంతాపం

విజయవాడ, మే 8— శ్రీ సంజీవయ్య మరణం వ్యక్తిగతంగా తనకు ఎంతో నష్టమని, ఆయన మృతివల్ల ఎర్పడిన లోటును భర్తీ చేయడం కష్టమని మాజీ శాసన సభ్యులు డాక్టర్ టి. వి. ఎస్. శర్మరావు తమ సంతాప సందేశంలో తెలియజేశారు.

శ్రీ సంజీవయ్య మృతివల్ల తమ సంతాపాన్ని తెలియజేస్తూ శాసనసభ్యుడు శ్రీ వి. ఆర్. సి. కె. ఎం. ప్రసాదు, డాక్టర్ అరిగె వెంకటేశ్వర్లు సందేశాలు పంపించారు.

శ్రీ కోరాడ సంతాపం

శ్రీ సంజీవయ్య మృతి దేశంలోని కార్మికులకు దిగ్భ్రాంతి కలిగించినదని, మాదిపూడి భరతలక్ష్మిని ప్రోత్సహించారని, నాయకుడు శ్రీ కోరాడ నరసింహారావు తమ సంతాప సందేశంలో తెలియజేశారు.

అసిఫ్‌పాషా సంతాపం

కడపజిల్లా, మే 8— "అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులు, పరిపక్వతగల మహా నాయకులు, దేశ భక్తుడు, శ్రీ దామోదరం సంజీవయ్య ఆకస్మిక మృతి నన్ను చాలా దిగ్భ్రాంతి కలిగించినది భారత కాంగ్రెసు పార్టీ పటిష్ఠతకు, ఆయన కృషి. త్యాగం ఎంతో మరువలేనిదైనది, శ్రీదామోదరం సంజీవయ్య మృతి భారత కాంగ్రెసుపార్టీ పటిష్ఠతకు, దేశానికి తీరనిలోటు" అని శాసన సభ్యులు శ్రీ ఆసిఫ్‌పాషా నేడు తమ సంతాప సందేశాన్ని చెబుతూన్నారు.

మంత్రి మునిస్వామి ఢిల్లీ పయనం

రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి శ్రీ దామోదరం మునిస్వామి, శ్రీ సంజీవయ్య భౌతికకాయాన్ని చూడడానికి నేడు విమానంలో ఢిల్లీ వెళ్ళారు. శ్రీ సంజీవయ్య భౌతిక కాయాన్ని ఢిల్లీ నుంచి హైదరాబాద్ తీసుకొచ్

భూస్వామ్యపద్ధతికి త్వరలో ఉద్వాసన

విశాఖసభలో ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం మే 8— ఇంతకుముందు నిర్ణయించిన భూకమతాల గరిష్ఠ పరిమితిని ఇంకా తగ్గించడం జరుగుతుందని, జమీందారీలు, సంస్థానాలు రద్దుచేసినట్లే భూస్వామ్య విధానాన్ని కూడా రద్దుచేయనున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు మొన్న ఇక్కడ ప్రకటించారు.

ము నివర్ చైర్మన్ శ్రీ జి. వి. రమణ వాయకత్వంలో వి అభ్యుదయ సంఘం ఏర్పాటు చేసిన ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ శ్రీ పి. వి. నరసింహారావు భూ సంస్కరణలద్వారా పొందిన మిగులు భూమిని పేదలకు పంచిపెట్టనున్నట్లు తెలియజేశారు.

భూస్వాములు భూములు బదలాయింపు చేయకుండా అరికట్టడానికే ఇటీవలి అర్డినెన్సు ఉద్దేశించిందని, కావలసిన అన్ని వివరాలు సేకరించిన మీదట భూగరిష్ఠ పరిమితిని నిర్ణయించడం జరుగుతుందని శ్రీ నరసింహారావు నొక్కిచెప్పారు.

అమెరికాలో మాదిరిగా పెద్దపెద్ద భూకమతాలను ట్రాక్టర్లతో సాగుచేయడంవంటి అలవాటులు పోతాయని, కొద్దికొద్ది భూకమతాలను సాగు చేయడానికి వీలయ్యే చిన్న చిన్న ట్రాక్టర్లను కనుగొనవలసి వుంటుందని ముఖ్యమంత్రి చెప్పారు.

మిగులు భూములను భూములపై ఆధారపడి జీవించేవారికి పంచడం జరిగిన తరువాత, గ్రామాలలో మరికొన్ని కుటుంబాల వారికి ఏవైనా తదితర వృత్తులు చేపట్టమని కోరడం జరుగుతుందని ముఖ్యమంత్రి చెప్పారు.

భూ సమస్యకు పరిష్కారం, కనీవినీ ఎరుగని రీతిలో జరుగుతుందని ముఖ్యమంత్రి చెప్పారు.

రాత్రి బాగా పొద్దుపోయాక తరువాత జిల్లా పరిషత్ హైస్కూలులో బలహీనవర్గాల సహకార సంస్థలను ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి ఇది కేవలం వెనుకటి మాదిరిగా రిజర్వును కత్తిరించి వెళ్ళడం కాదని, బలహీనవర్గాల పరిస్థితులను బాగుచేయడానికి ప్రయోజనకరమైన ఒక కార్యక్రమమని చెప్పారు.

రిక్షా డ్రైవరు, రజకుడు, బాయిలర్ బ్రాయ్డు, ఆటో రిక్షా డ్రైవరు, మోటారు టాక్సీ డ్రైవరు, కైలరు, వండ్ల వర్తకులు మొదలైన పదివేలమంది సభ్యులతో మొత్తం ఎనభై సహకార సంస్థలు ఏర్పాటు అయ్యాయి.

ఈ సంస్థలలోని సభ్యులకు ముఖ్యమంత్రి కుట్టు మిషనులు, సైకిలు, ఇస్త్రీ పెట్టెలు, ఖురాలు వంటివిచ్చారు.

జిల్లా కలెక్టర్ శ్రీ ఎన్. ఎస్. అధంట అధ్యక్షత వహించారు.

కుమారి ఉమాబాల నాట్య ప్రదర్శన ఇచ్చారు.

తొలుత శ్రీ జి. వి. రమణ ముఖ్యమంత్రికి, తదితరులకు స్వాగతం చెప్పారు.

మొదువలస ఇరిగేషన్ స్కీమ్ త్వరలో మంజూరు

పొందూరు సభలో ముఖ్యమంత్రి శ్రీ పి.వి. హామీ

హైదరాబాదు, మే 8— శ్రీకాకుళం జిల్లా పొందూరులో గత గురువారంనాడు జరిగిన బహిరంగ సభలో రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రసంగిస్తూ తాను ఇటీవల భూకమతాలకు పరిమితి విధించడం గురించి ఒక ప్రకటన చేయడం జరిగిందని, ఆ ప్రకటన మేరకు ఇప్పుడు అర్డినెన్సును తీసుకురావడం జరిగిందని అన్నారు.

మొదువలస ఇరిగేషన్ స్కీమ్‌కు సంబంధించిన సర్వేకార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, ఆయన చెప్పారు. ఈ స్కీమ్ త్వరలో మంజూరు అయ్యేటట్టు చూస్తానని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. హామీ ఇచ్చారు.

ఈ గ్రామంలో సన్నరకం ఖాదీ వస్త్రాల ఉత్పత్తి అవుతున్నందుకు రాష్ట్రం గర్విస్తున్నదన్నారు. పొందూరులోని ఖద్దరు పరిశ్రమ ఎదుర్కొంటున్న ఇబ్బందులు సమస్యల గురించి కాదీ కమిషనుతో చర్చించినట్లు ఆయన తెలిపారు.

గ్రంథాలయాల సిబ్బందికి త్వరలోనే ప్రభుత్వం గుర్తింపు

ఉత్తర్వుల నివ్వగలమని కాకినాడలో మంత్రి హామీ

కాకినాడ, మే 8— మొన్న ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయాల శాఖమంత్రి శ్రీ ఎహెచ్ దేవానందరావు ఇక్కడి జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని సందర్శించారు.

ఈ సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ కె. వి. కొండలరావు వినతి పత్రాన్ని, గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీ వేమూలపల్లి చంద్రశేఖరరావు స్వాగత పత్రాన్ని సమర్పించారు.

మంత్రి శ్రీ దేవానందరావు సమాధానమిస్తూ కేంద్ర గ్రంథాలయ భవన నిర్మాణానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం లభించే విధంగా తాను కృషి చేయగలనని హామీ ఇచ్చారు.

జిల్లా గ్రంథాలయోద్యోగుల సంఘం ప్రెసిడెంట్ జబ్బార్ షరీఫ్ స్వాగతపత్రాన్ని, సంఘం కార్యదర్శి శ్రీ బంధారపల్లి చంద్రశేఖరరావు స్వాగత పత్రాన్ని సమర్పించారు.

మంత్రి శ్రీ దేవానందరావు సమాధానమిస్తూ గ్రంథాలయోద్యోగులపర్వీస్ ప్రొటెక్షన్ రూలు జేషన్ విషయంలో తాను అధికారులతో, ముఖ్యమంత్రితో సమాలోచనలు జరిపి తగు ఉత్తర్వులను త్వరలోనే జారీఅయ్యే విధంగా కృషి చేయగలనని హామీ ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్‌లో మనోవ్యాధుల చికిత్సాకేంద్రం

ఏర్పాటుకు కేంద్రం అనుమతి

న్యూఢిల్లీ, మే 8—ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహార్, గుజరాత్, హరియానా, జమ్మూ-కాశ్మీర్, కేరళ, మహారాష్ట్ర, మణిపూరి, ఒరిస్సాలకు ఒక్కొక్క సైకియాట్రిక్ క్లినిక్‌ను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది.

కేంద్ర ఆరోగ్య శాఖ వార్షిక నివేదిక ప్రకారం దేశంలో కోటిమంది మనోవ్యాధులతో బాధపడుతున్నారు. వీరిలో ఎనిమిది లక్షలమందికి అనుమతి చికిత్స అవసరం.

ఈ కోటిమందిలో మానసికంగా ఎదగని వారి సంఖ్యను చేర్చలేదు. వారి సంఖ్య 16 లక్షలు.

విజయవాడ సినిమా థియేటర్లలో మ్యాటినీ ప్రదర్శనాల నిలిపివేత

శ్రీ సంజీవయ్య మృతికి సంతాప సూచకంగా

విజయవాడ, మే 8— అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య హఠాన్మరణానికి సంతాప సూచకంగా నేడు విజయవాడలోని అన్ని సినిమా థియేటర్లలో "మ్యాట్నీ" ప్రదర్శనను నిలిపివేసినట్టు విజయవాడ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ డి. బ్రహ్మేశ్వరరావు ఒక ప్రకటన లో తెలియజేశారు.

శ్రీ వెంకటరావు సంతాపం

విజయవాడ మే 8— ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల కాంగ్రెసు అధ్యక్షులు విజయవాడ సిటీ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ తదేవాడ వెంకటరావు ఈ కింది విధంగా తెలియజేశారు.

"రాష్ట్ర రాజకీయాలలో ఉత్తమమైన చరిత్రను, సత్సంప్రదాయాలను నెలకొల్పి, అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులుగా, క్లిష్ట స్థితి వున్న రాజకీయాలను సరయిన మలుపులోకి త్రిప్పి కాంగ్రెసు చరిత్రను ప్రవంతరాష్ట్రాలకు సమానం చేసోళ్ళ కొనియాడే విధంగా సంఘ కార్యకలాపాలను నడిపించిన రాజకీయ మేధావి శ్రీ సంజీవయ్య

ఆయన మృతి కాంగ్రెసు వాదులకేకాక పీడిత ప్రజానీకానికి కూడా తీరనినష్టం. ఆయన లేనిలోటు తీరడం కష్టం."

దక్షిణ నీటి సంఘరా పథకాల అమలు

కోడుమూరు సభలో మంత్రి శ్రీ మునిస్వామి హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, మే 8—రక్షిత నీటిసరఫరా పథకాలను త్వరలో అమలుపర్చడం జరుగుతుందని రాష్ట్ర మార్కెటింగ్ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ దామోదరం మునిస్వామి మొన్న కోడుమూరు గ్రామంలో జరిగిన సభలో ప్రసంగిస్తూ హామీ ఇచ్చారు.

చేనేత కార్మికులు నూలు విత్తులు అందుబాటులో లేక ఇబ్బందుల్ని ఇబ్బందులు, సమస్యలను ఆయన ప్రస్తావించి చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న ఈ ఇబ్బందులు సాధ్యమైనంత త్వరలో తొలగిపోవడానికి ప్రభుత్వం కృషి చేసేటట్టు చూస్తానని వాగ్దానం చేశారు.

సభకు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి అధ్యక్షత వహించగా ప్రభుత్వ విధానాలు జయప్రదంగా అమలుజరగడానికి పూర్తి సహాయ సహకారాలను అందచేయాలని ప్రజలను కోరారు.

సభలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎం. వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ సభ్యులుగా చేరవలసిందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

శ్రీయుతులు ఎం. శేషన్న ఇతిమ్మారెడ్డి, కె ఇ మాదన్న కె. వి. నరసన్న పి రహీం ఖాన్, కె. వి. కృష్ణమూర్తి ప్రభృతులు ప్రసంగించారు.

తొలుత మంత్రి శ్రీ ముని స్వామి గ్రామంలో వూరేగించారు.

రూరల్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు తరపున రాష్ట్రమంత్రి శ్రీముని స్వామికి సమర్పించిన మెమొరాండంలో అత్త రూపాయల మేరకు ఋణం మంజూరుచేయాలని, గేదెల ఖరీదుచేయడానికి సమృద్ధిగా నిధులను సమకూర్చాలని కోరారు.

కర్నూలు జిల్లా కాంగ్రెసు అధ్యక్షుని ప్రకటన

కర్నూలు జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎం. వి. సుబ్బారెడ్డి మొన్న చేసిన ప్రకటనలో ఈ నెల 9 వ తేదీన జిల్లా కాంగ్రెసు కమిటి సమావేశం 10 వ తేదీన స్వాతంత్ర్య సమరయోధుల మహాసభ ఇక్కడ జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో జరుగుతాయని తెలియచేశారు. ఈ సమావేశాలలో పాల్గొనవలసిందని ఆయన జిల్లా కాసనసభ్యులను, పార్లమెంటు సభ్యులను కోరారు.

"గ్రామీణ వ్యవస్థకు ఆర్డినెన్సు గొడ్డలిపెట్టు"

ఎం. ఎల్. ఎ. శ్రీ బి. వెంకటరెడ్డి విమర్శ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నందిగామ, మే 8— ప్రభుత్వం ప్రస్తుతం తలపెట్టిన భూ సంస్కరణలు, గవర్నరు అర్డినెన్సు గ్రామీణ వ్యవస్థకు పెద్ద గొడ్డలిపెట్టని శాసనసభ్యులు శ్రీ బి. వెంకటరెడ్డి విమర్శించారు.

శ్రీ బి. వెంకటరెడ్డి పేరొక ప్రకటన చేస్తూ ఇంకా ఈ కింది విధంగా తెలియచేశారు:

"దీనివల్ల గ్రామీణ వ్యవస్థ స్థంభించిపోవడం, రైతుల కష్టం పర్యవసానం కావడం తప్పు పాలుచేయబోయేది ఎవరు లేదు.

అప్పుల బాధలతో సతమతమవుతున్న రైతులకు ఈ అర్డినెన్సువలన వారి పరపతి తగ్గి ధాన్యోత్పత్తికి దెబ్బ తగలగలదు.

రాయలసీమకు చమటోడ్చి కష్టపడి పంటలను పండించే రైతులను దెబ్బ తీయడానికే ఈ అర్డినెన్సును జారీచేశారు.

ఒక కుటుంబంలోనే మైనర్లతో అయిదుగురితో కూడిన కుటుంబాన్ని ఒక యూనిట్‌గా తీసికొని అన్ని విలువలమీద ఆదాయాలమీద సంస్కరణలు జరపాలి కాని ఒక తెగకు చెందినవారి మీదనే సంస్కరణలు తీసికొనిరావడం వివేకవంతమైన పని కాదు

ప్రభుత్వంవారు ఈ పరిస్థితులను దృష్టిలో వుంచుకొని ఈ అర్డినెన్సును ఉపసంహరించుకోవలసిన విజ్ఞప్తి చేస్తున్నాను."

శాసనసభ్యుని హెచ్చరిక

ముక్త్యాల, మే 8— ఆంధ్రప్రదేశ్ గవర్నరు జారీచేసిన వ్యవసాయ క్షేత్ర కుదింపు అర్డినెన్సు పరిణామంగా వ్యవసాయోత్పత్తులు దెబ్బతిని మొత్తంమీద ఆహార ధాన్యాల కొరత గడువనవ్యగా తయారవుతుందని శాసనసభ్యులు శ్రీ వి. ఆర్. జి. కె. ఎం. ప్రసాద్ హెచ్చరించారు.

శ్రీ ప్రసాద్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి.వి. నరసింహారావుకు మొన్న ఈ విషయమై లేఖను వ్రాస్తూ ఈ కింది విధంగా పేర్కొన్నారు:

"అసలు జరిగిన ఈ అర్డినెన్సు రీత్యా రెండు, మూడు ప్రమాదాలు అతిత్వరలోనే ప్రజలకు కలగబోతున్నట్లు గుర్తిస్తున్నాను.

"స్థిమితంలేని ధోరణిలో, అశాంతిరాళ్ళ మధ్యదైర్యంగా ముందుకువచ్చి పెద్ద, చిన్న కారతవ్యం లేకుండా ప్రతిఒక్క రైతుకూడా భూమిని దున్ని, పెట్టుబడి పెట్టి, వ్యవసాయం చేసి, పంటలను పండిస్తాడనే నమ్మకం కలిపించడంలేదు.

వ్యవసాయానికి పెట్టుబడులు పెట్టేవారు అశాశ్వతమైన ఈ భూఖండాల మీద వ్యవసాయదారులకు ఎప్పటివలె పెట్టుబడి పెడకారనే నమ్మకం కల్పించడంలేదు.

ఈ రెండు విధాల ఆలోచించూ వ్యవసాయ కూలీలుగా తమ బ్రతుకుకొరకు చూసుకొనేవారు, వ్యవసాయదారులు పండించే పంటల ఆధారంగా జీవనం గడుపుకొనేవారు వ్యవసాయ పంటలపై తమ జీవన భృతిని దొర్లించుకొనేవారు. ప్రజలు ఈ సంవత్సరం లేక మరల వ్యవసాయ క్షేత్ర శాశ్వత స్థిరీకరణ కుదిరేవరకు ఆహార ధాన్యాల ఉత్పత్తి తరుగుదల తప్పదు గనుక బాధలకు గురికాబోతున్నారు.

ముందు ముందు రానున్న ఈ పరిస్థితులను తట్టుకోవడానికి ఈ సంవత్సరం దేశప్రాంతాలలో పుష్కలంగా పండిన పంటలను ప్రభుత్వంవారు అనుకొన్నదానికన్నా ఎక్కువగా తిరిగి ప్రొక్యూర్ చేసి, తమ గిడ్డంగులలో నిల్వచేయారని రానున్న ఆహార ధాన్యాల కొరతను ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి ప్రభుత్వం సర్వసన్నద్ధంగా వుండాలి. దీనికి తగిన ఏర్పాట్లను వెంటనే చేయాలి.

ఇదేవిధంగా ప్రభుత్వ యాజమాన్యాన్ని కదిలించి పనిక్, ప్రయివేటు రంగాలలో వ్యవసాయానికి కావలసిన ధనాన్ని ఇప్పించాలి. వ్యవసాయం గురించి రైతుకు అధికంగా ఉత్సాహాన్ని కలిగించే, ఉత్తేజపరచే కార్యక్రమాలను ప్రభుత్వం వెంటనే ప్రారంభించవలసి వున్నది."

సినీ థియేటర్లకు విద్యుచ్ఛక్తి కోత

తగదని ముఖ్యమంత్రికి ఫిలిం చాంబరు విజ్ఞప్తి

విజయవాడ, మే 8— ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు మొన్న ఇక్కడకు వచ్చినప్పుడు కెనాల్ గెస్ట్ హౌస్‌లో ఆంధ్ర ఫిలిం చాంబరువారు ఆయనను కలుసుకొని విజ్ఞాపనపత్రాన్ని సమర్పిస్తూ ఈ కింది విధంగా విజ్ఞప్తి చేశారు:

"ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తికోత ప్రకటించగానే ఆంధ్ర ఫిలిం ఛాంబర్ సభ్యులయిన సినీ ప్రదర్శకులు విద్యుచ్ఛక్తి వినియోగాన్ని తగ్గించుకొని ఏవిధంగా ప్రభుత్వానికి సహకరించగలరో తెలియజేస్తూ ఆంధ్ర ఫిలిం ఛాంబర్, విజయవాడ వారు ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి శాఖ మంత్రిణి శ్రీమతి భవనం జయప్రదకు మెమొరాండాన్ని సమర్పించడం జరిగింది. కాని రోజుకు రెండు ఆటలు మాత్రమే అంటే మ్యాట్నీ లు లేకుండా సినిమాలను ప్రదర్శించవలసినదిగా థియేటరకు కలెక్టర్ల ద్వారా ఆర్డరును సంబంధుల్లకు తెలిసినది. అప్పుడే తెలంగాణా, రాయలసీమలో ఈ ఆర్డరు అందినట్టు తెలియవచ్చింది

అయితే ఈ విధమైన ఆర్డరువలన సినీ పరిశ్రమకేకాక ప్రభుత్వానికి కూడా నష్టదాయకమే.

ఆంధ్రప్రదేశ్‌లో సుమారు అరవందల సినీ థియేటర్లు వున్నాయి ఈ థియేటర్ల నుంచి వినోదపు పన్ను రూపంలో ప్రభుత్వానికి ఏటా వాటిలుగున్నర కోట్లు ఆదాయం వస్తున్నది. అంటే రోజుకు లక్షకు పైగా వినోదపు పన్ను లభిస్తున్నది. అందులో దాదాపు తొమ్మిది శాతం మునిసిపాలిటీలకు, పంచాయతీలకు పోతున్నది.

ఇప్పుడు గవర్నమెంటువారి ఆర్డరు ప్రకారం మ్యాట్నీలు తీసివేస్తే మ్యాట్నీ ద్వారా ప్రభుత్వానికి వచ్చే వినోదపు పన్ను రోజుకు దాదాపు 30 వేలు తగుతుంది.

ఈ విధంగా అరవందల థియేటర్ల నుంచి వచ్చే సినీ పరిశ్రమ ఆదాయంతో పాటు ప్రభుత్వాదాయం తగ్గుతుంది.

గత 1966 లో ఇదేవిధంగా విద్యుచ్ఛక్తి కొరతఏర్పడినప్పుడు సందర్భంలో మ్యాట్నీలను తీసివేయమని చెప్పలేదు.

స్థానిక సంస్థలకు, ఎక్కువ ఆదాయాన్నిచ్చే పరిశ్రమల్లో ఈ విధమయి నిబంధనలు, ఆటంకాలు కలిగించినంత మాత్రాన సమస్యలు పరిష్కారం కావు

ఇంటి వాడకంమీద కూడా కోత విధిస్తే విద్యుచ్ఛక్తి పొదుపుగా వాడుకోవడం ద్వారా ఎక్కువ శాతాలను పొందగలుగుతాం. 1966 లో ఇదేవిధంగా ఎక్కువ నిల్వలను పొదుపుచేయగలిగారు.

ప్రభుత్వం ఈ విషయాన్ని అత్యంత జాగ్రత్తగా పరిశీలించి, మ్యాట్నీలు తీసివేయాలన్న ఆర్డరును వెంటనే రద్దుచేయవలసిన అవసరత ఎంతయినా వున్నది. ఈ సందర్భంగా వారికి వచ్చే ఆదాయం కూడా తగ్గుతుందన్న అంశం గమనించదగినది".

మధిర సమితిలో శ్రీ ఆర్. పార్థసారథి పర్యటన

ఖమ్మం, మే 8— ఖమ్మం జిల్లా కలెక్టరు శ్రీ ఆర్. పార్థసారథి, తదితర జిల్లా అధికారులతో కలసి మధిర ఎంపాయితీ సమితిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు.

పైరావస్తు నిర్మాణంలోవున్న బెస్తవారల కాలనీని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. 1972 జూన్ నాటికి పూర్తిచేయవలసిందని ఆయన బి. డి. ఓలను ఆదేశించారు. మత్స్య శాఖవారు ఈ కాలనీకి పదివేల రూపాయల మంజూరుచేసినట్లు శ్రీ పార్థసారథి వెల్లడించారు.

పినపాకవద్ద మందిసీటి బావిని పరిశీలించి బావిమీదుగా రాతి చప్పను నిర్మించవలసినదని సమితి విస్తరణాధికారిని జిల్లాకలెక్టర్ కోరారు.

పుణ్యపురి వద్ద శ్రీ పార్థసారథి మంచి నీటి బావులను తవ్వించడానికి పదివేల రూపాయల ఇస్తుతో పుణ్యపురంనుండి నరిపురం కనకగిరికి రోడ్డు నిర్మించడానికి 25 మంది హరిజన కుటుంబాలకు గృహనిర్మాణ సహాయం మంజూరు చేశారు.

నరిపురం కనకగిరివద్ద పంచాయతీసమితి ప్రాథమిక పాఠశాల భవనానికి పదివేల రూపాయలు శ్రీ పార్థసారథి మంజూరు చేశారు.

ఇల్లెందు ఉపాధ్యాయుల సంఘం కార్యవర్గం

ఖమ్మం, మే 8— రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం, ఇల్లెందు శాఖ సర్వసభ్యసమావేశం ఇటీవల జరిగింది. ఈ క్రింది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు: శ్రీ పి. వెంకటేశ్వరరావు నాయుడు, ఉపాధ్యక్షులు: శ్రీ ఎం. సత్యనారాయణ, కార్యదర్శి: శ్రీ టి. పి. ఐ. జాన్, సహాయ కార్యదర్శి: శ్రీ ఎ. రాజేశ్వరావు, ఆర్థిక కార్యదర్శి: శ్రీ బి. జయసింగ్.

ప్రముఖ కవి శ్రీ బొడ్డు బాపిరాజు ఆకస్మిక మృతి

సన్మానసభలో కన్నుమూత

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తీపువరం, మే 8— ఏలూరుకు చెందిన ప్రముఖ తెలుగు కవి శ్రీ బొడ్డు బాపిరాజుకు కడచిన పాయంత్రం ఇక్కడ ఛాంబర్ కార్యాలయంలో శ్రీ తిలక్ వెంకన్నగుప్త సన్మానసభ ఏర్పాటుచేశారు. సన్మానం అనంతరం శ్రీ పంజీపడేవ్ ప్రసంగించారు. జరిగిన సన్మానానికి కృతజ్ఞతలు తెలుపుతూ శ్రీ బాపిరాజు, శ్రీ పంజీపడేవ్ సాహిత్యంలో కొంత సమయం గడపాలిగినందుకు ఆనందంగావుంది. ఇంకా ఎన్నో చెప్పబోతూ ఆకస్మాత్తుగా ప్రక్కకు ఒరిగిపోయారు. వైద్యసహాయం అందేలోగానే ఆయన అక్కడికక్కడే మరణించారు

మొత్తం సభికులందరు ఈ హఠాత్ సంఘటనకు విచారసాగరంలో మునిగిపోయారు. ఆయన భౌతిక దేహాన్ని వెంటనే ఏలూరుకు తీసుకువెళ్ళారు.

శ్రీ బాపిరాజుకు భార్య అయిదుగురు కుమార్తెలు, ముగురు కుమారులు వున్నారు. ఆయన వయస్సు 59 సంవత్సరాలు.

విద్యావంతులలో నిరుద్యోగ నిర్మూలన

రాష్ట్ర ప్రభుత్వం కృషి

హైదరాబాద్, మే 8— నిరుద్యోగులుగా వున్న విద్యాధికులకోసం రూపొందించిన స్వయం ఉపాధికల్పన పథకాల అమలుకు రాష్ట్ర పరిశ్రమల శాఖ ఒక బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించింది.

ఈ బృహత్తర కార్యక్రమం క్రింద రాష్ట్ర పరిశ్రమల శాఖ లఘుపరిశ్రమల సర్వీసు ఇనిస్టిట్యూట్, లఘుపరిశ్రమల అభివృద్ధి సంస్థల సహకారంతో మూడవ దశ కృషిని ప్రారంభించింది.

లఘు పరిశ్రమలు, చిన్నతరహా వ్యాపారాలు ప్రారంభించడానికి బ్యాంకులు తదితర ఆర్థిక సహాయ సంస్థలు మంజూరు చేసే ఋణాలను పంపిణీ చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యం.

ఎటి బ్యాంకి, హైదరాబాద్ స్టేట్ బ్యాంకి సిండికేట్ బ్యాంకి యూనియన్ బ్యాంకి, సెంట్రల్ బ్యాంకి, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ ఈ కార్యక్రమంలో పాల్గొని 1300 మందికిపైగా నిరభ్యంతరాలు మూడు కోట్ల రూపాయలకుపైగా ఋణాల రూపంలో ఆర్థిక సహాయం చేశాయి

ఇతర జాతీయస్థాయి బ్యాంకులు కూడా త్వరలో ఈ కార్యక్రమంలో పాల్గొనగలవని ఆశించవచ్చును.

స్టేట్ బ్యాంకి ఇంతవరకు ఋణాలు కోరుతూ వచ్చిన పెద్ద దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించినట్లు రాష్ట్ర పరిశ్రమల శాఖ అధికార ప్రతినిధి తెలియచేశారు హైదరాబాద్ స్టేట్ బ్యాంకి కూడా ఇదేవిధంగా కృషి చేస్తున్నట్లు అయిన పేర్కొన్నారు.

జంటనగరాలలో పరిశ్రమల వ్యాపారాలు ప్రారంభించడానికి ముందుకు వచ్చిన వారికి సంబంధించిన పథకాలకు సాంకేతిక సంఘం అనుమతి లభించిందని, వారి పథకాలను బ్యాంకుల అమోదం లభించవలసి వున్నదని ఆయన ప్రకటించారు పథకాలకు బ్యాంకు అనుమతి లభించవలసి వచ్చినప్పుడు గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ శాఖ అధికారులను ఈనెల 10 వ తేదీలోగా కలుసుకొని వారితో సంప్రతించాలని ఆయన సూచించారు.

ఆకాశవాణి

బుధవారం, మే 10

విజయవాడ (357.1 మీటర్లు)

ఉ॥ 6.55 ప్రభోధ గేయాలు. 7.04 కార్యక్రమ విశేషాలు, 7.15 మహ్మద్ భాయి సాహెబ్ క్లారినెట్, 7.45 హిందీ పాటలు. మ॥ 11.45 చిత్రతరంగిణి, 12.05 మహ్మద్ భాయి సాహెబ్ క్లారినెట్, 1.10 పద్య ఎందలు, 1.20 చిత్రతరంగిణి, 1.30 మహిళా సమాజం 2.10 చిత్రతరంగిణి నా॥ 5.35 రుద్రరాజు సుబ్బరాజు 6.15 లలిత సంగీతం. 6.25 వ్యవసాయదారులకు. 6.30 కనకదుర్గేశ్వరి. 6.55 కబుర్లు 7.04 కార్యక్రమ విశేషాలు 7.15 టూనార ఎరీక్ పరిశోధనలు ఎలా ఉండాలి. ప్రసంగం-వి. రాజగోపాల్ 7.45 నాతిదరామి నాటిక 8.30 లలిత సంగీతం. ఎం. బాలముక్కిణి 9.45 ప్రాదేశిక సంగీతం 10.00 రుద్రరాజు సుబ్బరాజు.

హైదరాబాద్-ఎ (405.4మి)

ఉ॥ 6.45 వాద్యసంగీతం 6.55 పాడి. పంట 7.04 కార్యక్రమ వివరణ 7.15 మందా పావిత్రి 7.45 నగరవాణి 8.20 వీణ. చేణుః వయోలిన్ లయ విద్వాంసు మ॥ 12.05 చిత్రసీమ 12.20 హిందీపాటలు 1.10 వీణ వేణు వయోలిన్ లయ విద్వాంసులు. 1.30 ఉపాహారంలో ఒక రోజు: స్కెచ్. రచనః జె. వరలక్ష్మి. సా॥ 6.30 గ్రామసీమలు. 7.00 అనగ అనగ కథాలిక. 7.15 ఇలూ-వాకిలి 7.30 చిత్రసీమ. 7.45 నాతిదరామి - నాటిక. రచనః పి. వి ఆర్ రెడ్డి. 8.15 మందా పావిత్రి. 9.15 చిత్రసీమ. 9.45 మళ్ళీ వింటాం.

హైదరాబాద్-బి (217.4 మి)

ఉ॥ 6.40 ఈశ్వర అల్లా తేరేనాం. 7.05 హిందూస్తానీ సంగీతం 7.20 తరుణ తరంగిణి 7.30 నేటి కార్యక్రమాలు. 8.10 కర్ణాటక సంగీతం. 9.15 చిత్రసీమ. మ॥ 2.00 స్వర్ మండలి : లయ విద్వాంసులు. 2.20 ఫిల్మిగాన, 2.30 శాస్త్రీయ సంగీతం. 4.30 సుగం సంగీత్. సా॥ 5.30 హిందూస్తానీ సంగీతం. 7.02 నేటి కార్యక్రమము. 7.20 ఎలివేట్. 8.02 విరామ సంగీతం. 9.00 ఫిల్మిగాన. 9.30 నైరంగ్.

మద్రాస్-ఎ (211.3 మీటర్లు)

ఉ॥ 6.30 నేటి కార్యక్రమ వివరణ. 7.00 తమిళ్‌మనం. ఇళై పాలిగళ్. 7.25 సంగీత మంజరి : పి. సుశీల. 7.45 జి. శ్రీనివాస్. ఎస్. కోమలవల్లి వయోలిన్. 9.04 చిత్రగానం. మ॥ 12.00 ప్రత్యేక కార్యక్రమాలు 12.30 మాలల వెయిటింగ్ 12.50 మెలిశై ఎలవతి గోపాలకృష్ణన్. 1.30 గానం. 2.10 సిలువర్ సోలై: పిల్లలకు (తమిళం) సా॥ 5.04 పర్వతకుమారి చంద్రశేఖరన్. 6.30 వాద్య సంగీతం. 6.45 నేటి విమర్శనం 6.55 చిత్రగానం 7.30 వ్యవసాయదారులకు. 8.00 నాటిక 9.00 ఇళై చెల్వం: పర్యహణం-నేదునూరి కృష్ణమూర్తి. 9.45 సీరియల్ నాటిక 10.00 వయలిన్ కేటచ్: సమర్పణ. కూతపిరాన.

మద్రాస్-బి (127.4మి.)

ఉ॥ 6.55 మంగళధ్వని. 7.04 విరామ సంగీతం 7.45 దేవేంద్ర సంగీత్. మ॥ 12.40 వాద్య సంగీతం. 12.50 మద్రాస్ ఎవరె 1.00 కార్యక్రమ వివరణ. 1.04 పాశ్చాత్య సంగీతం. సా॥ 6.30 అంగుళీమాల-నాటిక రచనః ఇ. ప్రభాకరరావు 7.04 కార్యక్రమ వివరణ. 7.15 ఇలయరాజా 8.35 టు దే ఇ ప్లాట్ మెంటు 9.15 స్పుట్‌లైట్. 9.45 వాద్యసంగీతం. 10.00 పాశ్చాత్య సంగీతం.

రాజమండ్రికి టూరిస్టు కేంద్రంగా గుర్తింపు

ప్రభుత్వం పరిశీలిస్తుందని మంత్రి డాక్టర్ దేవానందరావు హామీ

రాజమండ్రి, మే 8— కనీస కొత్త ఆదాయం సాధించుకొనడానికి రాష్ట్రంలో అన్ని పర్చి సంస్థలకు చెందిన క్రైస్తవుల ఇతరులు, దుర్భర వర్గాల వారితో కలిసికట్టుగా వుండడం అవసరం అని రాష్ట్ర టూరిజం లైబ్రరీ- శాఖ మంత్రి డాక్టర్ ఎహెచ్. దేవానందరావు అన్నారు.

రాజమండ్రిలోని వివిధ క్రైస్తవసంస్థల తరపున తనకు జరిగిన సన్మానానికి ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ రాష్ట్రంలోని వివిధ పర్చి సంస్థలకు చెందిన క్రైస్తవులకు ఈ బాధను చేశారు.

రాష్ట్రంలోని 37 లక్షల మంది క్రైస్తవులలో ఏ ఒకరికి ఎలాంటి అన్యాయం జరిగినా తాను సహించడం వుండదని మంత్రి డాక్టర్ దేవానందరావు స్పష్టం చేశారు.

ఆంధ్ర ఎలెక్ట్రికల్ అండ్ థర్మల్ పర్చి కార్యదర్శి శ్రీ జి. శ్యామానందం మంత్రి డాక్టర్ దేవానందరావుకు స్వాగతం చెప్పి సమాజంలో షెడ్యూల్డ్ కులాలు వెనుకబడిన వర్గాలవారితో పాటు ప్రయోజనాలను పొందడంలో భాగస్వాములు కావడానికి వీలుగా ప్రభుత్వాన్ని పూర్తిగా బలపర్చాలని రాష్ట్రంలోని క్రైస్తవులకు విజ

ప్రధాని ఇందిర విదేశ పర్యటన

న్యూఢిల్లీ, మే 8— ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి వచ్చేనెల రెండవ వుక్షంలో స్వీడన్, చెకోస్లోవాకియా, హంగరీలను సందర్శించవచ్చు. ఈ మూడు దేశాల ప్రభుత్వాలు ఇదివరకే ప్రధాని శ్రీమతి గాంధిని ఆహ్వానించాయి.

శ్రీమతి గాంధి ఈ సారి వస్తేందు. పదమూడు రోజులపాటు విదేశ పర్యటన జరపవచ్చు. బంగ్లాదేశ్ స్వతంత్ర దేశంగా అవతరించిన తర్వాత శ్రీమతి గాంధి విదేశ పర్యటన జరపడం ఇదే ప్రథమం.

ప్రస్తుత నూతన సంప్రదాయం ప్రకారం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి విదేశ పర్యటనకు వెళ్ళకముందు అమెరికా, పాకిస్తాన్ ప్రెసిడెంట్ జుల్ఫికర్ అలీ భుట్టోతో మధ్య శిఖరాగ్ర సమావేశం జరగవచ్చునని భావిస్తున్నారు.

దక్షిణ వియత్నాంపై 1700 టన్నుల బాంబులు

అమెరికన్ బి-52 బాంబర్ల చర్య

లావోస్, కంబోడియాల పతనం

"అతి చేరువలో వున్న"ట్టు సెనెట్ కమిటీ భావన

సైగాన్, మే 8— థాయ్‌లాండ్‌లోని స్థావరం నుంచి వచ్చిన అమెరికన్ బి-52 బాంబర్ విమానాలు దక్షిణ వియత్నాంలోని శత్రు లక్ష్యాలన్నింటిపైన మొత్తం 1700 టన్నులకు పైగా బాంబులు వేశాయని నెదిక్కడ అమెరికన్ సైనికాధికారులు ప్రకటించారు.

నిన్నరాత్రి జరిపిన ఈ దాడులు కమ్యూనిస్టు పేనల దాడులు ఉధృతంగావున్న ప్రాంతాలపై కేంద్రీకరించడం జరిగింది.

సెంట్రల్ హైలాండ్స్ లో కొంటుమ్ పుమ్ ఎదు కమ్యూనిస్టు దాడులు అనేకాలు చుట్టు అరు దాడులు జరిగాయి. హ్యూ నగరంపై నాలుగు దాడులు. క్వాంగ్‌టిన్ రాష్ట్రంలో ఒకదాడి. మికాంగ్ డెల్టా రాష్ట్రంలో ఒక దాడి జరిపాయి.

బెన్ బెట్ స్థావరంపై గెరిల్లాల దాడి

కొంటుమ్ 50 కి.మీ దక్షిణ వాయువ్యంగా వియత్నాం-లావోస్-కంబోడియా సరిహద్దు సమీపంలో వున్న బెన్ బెట్ అనే స్థావరంపై కమ్యూనిస్టు కిష్టిదళాలు కాల్పులు సాగించాయి.

సరిహద్దు పొడవునా ఇప్పటికీ దక్షిణ వియత్నాం ప్రభుత్వం స్వాధీనంలో వున్న మిగిలిన వాటిలో బెన్ బెట్ ఒకటి.

22 కి.మీ దూరంలో వున్న బాంబు వద్ద వున్న రెండవ సరిహద్దు పటాలంకూడా గెరిల్లాల దాడికి గురైనది. ఇక్కడ పదాతి దళాలతో కమ్యూనిస్టులు దాడి జరిపారు.

వేకువజామున జరిగిన పోరాటంలో 300 మంది కమ్యూనిస్టు సైనికులు చనిపోయినట్లు సైనికవర్గాలు తెలిపాయి.

"అనతికాలంలోనే లావోస్, కంబోడియా ప్రభుత్వాల పతనం"

వాషింగ్టన్, మే 7— దక్షిణవియత్నాంపై ప్రభుత్వం సాగిస్తున్న భారీదాడులలో తమ పేనలను కమ్యూనిస్టులు మరింతగా కేంద్రీకరించి దెబ్బతీయడానికిముందే లావోస్, కంబోడియా ప్రభుత్వాలు పతనమయ్యే అవకాశం వున్నదని అమెరికా సెనేట్ విదేశ వ్యవహారాల సంఘం పరిశీలకులు నిన్న ఒక నివేదికలో తెలియజేశారు.

ఈ ప్రాంతాలలో కడచిన జనవరిలో పర్యటించిన జేమ్స్ ఎ. స్టాన్, రిచర్డ్ మూసీ ఈ నివేదిక తయారుచేశారు.

లావోస్ కంబోడియాలలో పరిస్థితి, అక్కడి ప్రభుత్వాలు గుర్తించిన దానికంటె మరింత అధ్వాన్నంగా వున్నదని వారు చెప్పారు.

కడచిన కొమ్మిరేండ్లలో ఎన్నడుకన్నా ఈ రోజున లావోస్ "పతనం అతి చేరువ"లో వున్నదని మీకు చెప్పారు.

కంబోడియా ప్రభుత్వం ఇప్పటికి సగం దేశం కోల్పోయింది. పోతే తన అధీనంలో వున్న ప్రాంతంలో కూడా ప్రభుత్వం పరిస్థితి భద్రంగా లేదు అని వారు వెల్లడించారు.

"దీనివిబట్టి, దక్షిణ వియత్నాంలో యుద్ధం కొనసాగించేందుకు ఉత్తర వియత్నామీయులు లావోస్, కంబోడియాలను వినియోగించుకుంటూనే వుంటారు." అని వారాన్నారు.

ప్రస్తుతపు కమ్యూనిస్టు దాడులు ప్రారంభంకావడానికి నెల రోజుల ముందు ఈ నివేదిక వ్రాశారు.

పొరపాటుగా దక్షిణ వియత్నాం స్థావరంపై అమెరికా బాంబులు

తొమ్మిది మంది మెరైన్స్ మృతి : 21 మందికి గాయాలు

సైగాన్, మే 8— అగ్రరాజ్యానికి చెందిన ఎయిర్ కంట్రోలర్ ఉత్తర్వులు లేకుండా అమెరికన్ ఎఫ్-4 ఫైటర్ బాంబర్ ఒకటి దక్షిణ వియత్నాం మెరైన్స్ స్థావరంపై బాంబులు వేయగా తొమ్మిది మంది మెరైన్స్ మరణించారని, 21 మంది గాయపడ్డారని అమెరికా సైనిక వర్గాలవారు చెప్పారు.

మిదాస్ నదికి దక్షిణంగా ఒక గ్రామంపై అమెరికా విమానాలు బాంబులు వేశాయి.

ఆ స్థావరంపై ఆ విమానం పొరపాటుగా దాడి చేయడానికి కారణం వెంటనే తెలియరాలేదు.

అయితే, ఆ సంఘటన జరిగినట్లు దక్షిణ వియత్నాం సైనిక ప్రతినిధి ధ్రువీకరించారు. దానికి సంబంధించిన సమస్యలను అమెరికా సైనికశాఖ పరిశీలిస్తున్నదని ఆ వర్గాలవారు చెప్పారు.

ప్రణాళికేతర వ్యయంలో 59 కోట్ల మేరకు పొదుపు

ఈ సంవత్సరం సాధ్యమని కేంద్ర ఆర్థిక శాఖ ఆశాభావం

న్యూఢిల్లీ, మే 8— ఇటీవల గైకొన్న వివిధ చర్యలవల్ల వర్తమాన సంవత్సరంలో రైల్వే మినహా అన్ని శాఖల ప్రణాళికేతర వ్యయంలో 59 కోట్ల రూపాయల పొదుపు సంభవమని కేంద్ర ఆర్థికశాఖ భావిస్తున్నది.

ఆర్థిక శాఖ వార్షిక ప్రణాళికల ఈ విషయం వెల్లడైంది.

ప్రణాళికా వ్యయం విషయంలో అభివృద్ధి చెందడానికి శక్తిని పిస్కర్చే విధంగా దెబ్బతగలని రీతిలో ఖర్చులను తగ్గించుకొనే అవకాశం ఏమైనా వున్నదేమో పరిశీలించవలసిందిగా వివిధ మంత్రిత్వ శాఖలను కోరినట్లు కూడా ఆ నివేదికలో వుంది.

డాక్టర్ పి. డి. కపూర్

జనసంఘ్ సభ్యత్వానికి రాజీనామా

లక్నో, మే 8— ఉత్తరప్రదేశ్ జనసంఘ్ నాయకుడు డాక్టర్ పి. డి. కపూర్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా యిచ్చారు. శ్రీ కపూర్ గత ఎస్. వి. డి. ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు.

తన రాజీనామా లేఖను ఆయన నిన్న రాత్రి ప్రదేశ్ జనసంఘం అధ్యక్షుడు శ్రీ రాయ్ ప్రకాష్‌కు పంపించారు. పార్టీలో అనుసరిస్తున్న విధానాలవల్ల అసంతృప్తితో తాను రాజీనామా చేస్తున్నట్లు తెలియజేశారు.

జనసంఘం సభ్యత్వంనుంచి డాక్టర్ కపూర్ మ పస్పెండ్ చేసినట్లు నిన్న రాత్రి పత్రికలకు ఒక లేఖ పంపించారు. కాని కొద్ది నిమిషాలలోనే దానిని ఉపసంహరించుకొన్నారు.

స్కిందరాజు చోగ్యాల్ ప్రధాని ఇందిరాగాంధిని న్యూఢిల్లీలో కలుసుకున్నప్పటి చిత్రం

బంగ్లాలో అత్యాచారాలు చేసిన 1500 మంది పాక్ సైనికులు

ప్రాథమిక విచారణలో తగు సాక్ష్యాధారాలు కనిపించినట్టు ఢాకా వర్గాల వెల్లడి

ఢాకా, మే 8—

బంగ్లాదేశ్ ప్రభుత్వం నియమించిన యుద్ధనేరాల దర్యాప్తు సంఘం సేకరించిన సాక్ష్యం, ఫిర్యాదులబట్టి దాదాపు 1,500 మంది పాకిస్తాన్ సైనికులు అత్యాచారాలకు పాల్పడినట్లనడానికి తగు ఆధారాలు కనిపించినట్లు ఇక్కడి అధికార వర్గాలు వెల్లడించాయి. వారిలో కొందరు పాకిస్తాన్ సైనికాధికారులు కూడా వున్నట్టు భావిస్తున్నారు.

బంగ్లాదేశ్ ప్రభుత్వం ప్రత్యేకమైన యుద్ధనేర విచారణ సంఘాన్ని ఏర్పాటు చేసి, దోషులని భావిస్తున్న యుద్ధ ఖైదీలను తమకు అప్పగించవలసిందిగా ఇండియా ప్రభుత్వాన్ని త్వరలో కోరనున్నట్టు ఈ వర్గాలు తెలియజేశాయి.

ఇంకా తేదీ ప్రకటించవలసి వున్న ఈ విచారణను "నూరెంబర్గు" పద్ధతిన అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు అనుగుణంగా నిర్వహించగలరని అధికార వర్గాలు పేర్కొన్నాయి.

జనపనార వాణిజ్యం జాతీయకరణకు విజ్ఞప్తి

మొన్న ఇక్కడ జరిపిన సమావేశం జనవరిలో దేశీయ, విదేశీయ వాణిజ్యాన్ని వెంటనే జాతీయం చేయాలని ప్రభుత్వాన్ని కోరింది.

మూడు రోజులపాటు జరిగిన ఈ సమావేశంలో జనపనార పరిశ్రమను విస్తరింపజేయాలని సూచిస్తూ ఎకగ్రీవంగా తీర్మానించారు.

ఢిల్లీలో యువకుని ఆత్మహత్యా ప్రయత్నం

రైల్వే రిజర్వేషన్ దొరకని ఫలితంగా

న్యూఢిల్లీ, మే 8— ఢిల్లీ దక్షిణ ప్రాంతానికి చెందిన రవీందర్ కుమార్ అనే 18 సంవత్సరాల యువకుడు దిల్‌హౌసీకి వెళ్ళడానికి రైల్వే రిజర్వేషన్ సంపాదించడంలో విఫలమైన ఫలితంగా అతను మొన్న రాత్రి ఆత్మహత్య చేసుకోడానికి ప్రయత్నం చేసినట్టు చెప్పబడుతున్నది.

అతను దిల్‌హౌసీకి వెళ్ళి అక్కడ ఎం. బి. బి. ఎస్. కోర్సులో అడ్మిషన్ కోసం ఏర్పాటైన ఒక ఇంటర్వ్యూకు హాజరుకావలసివున్నట్టు పోలీసు అధికారులు నిన్న ఇక్కడ చెప్పారు.

రవీందర్ కుమార్ రైల్వే రిజర్వేషన్ సంపాదించడానికి చేసిన ప్రయత్నం విఫలమైన ఫలితంగా నిరాశా నిస్పృహలతో ఇంటికి తిరిగి వచ్చాడని, ఇంట్లో వారు అతను శోకోపాహారం తీసుకున్నట్టు అనుమానించడం జరిగిందని పోలీసులకు అందిన సమాచారం వల్ల తెలుస్తున్నది.

రవీందర్ కుమార్ స్పృహలేని స్థితిలో వున్నట్టు అతని తండ్రి గమనించి వెంటనే ప్రక్కనవున్న ఆసుపత్రిలో చేర్చాడు. నిన్నటి వరకు అతనికి స్పృహరాలేదు. ఈ మధ్యలో పోలీసులు ఆ యువకుడిపై ఆత్మహత్యా ప్రయత్నం చేసినట్టు ఆరోపిస్తూ కేసు పెట్టారు.

ఉపగ్రహం ద్వారా తుపాను హెచ్చరికలు

జపాన్‌తో సహకారంమార్పిడికి ఇండియా అంగీకారం

న్యూఢిల్లీ, మే 8— 1975 లో జపాను ప్రయోగించనున్న కృత్రిమ ఉపగ్రహం ద్వారా హిందూ మహాసముద్రం, బంగాళాఖాతం, భారత ఉపఖండం ప్రాంతాలలో ప్రతి ఇరవై నిమిషాలకు ఒకసారి వాతావరణాన్ని గురించి హెచ్చరిక చేయడం ప్రారంభమౌతుంది.

తుపాను హెచ్చరికలు చేయడానికి జపాన్ తలపెట్టిన పథకంలో పాల్గొనడానికి ఇండియా అంగీకరించినట్లు మొన్న ఇక్కడ అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

ప్రస్తుతం అమెరికా కృత్రిమ ఉపగ్రహంద్వారా ప్రతి ఇరవైనాల్గు గంటలకు ఒకసారి తుపాను హెచ్చరికలు చేస్తున్నారు.

ఇండియా ఈ పథకంలో పాల్గొనడం ఇంకా నిర్ణయం దశలోనే వుంది. అది పటిష్టమైన ప్రణాళికా కాలంలో తుదిరూపాన్ని పొందుతుంది.

ఎయిర్ బస్

మాస్కో, మే 8— "ఎయిర్ బస్" అనే పేరుతో నిర్మించిన పంక్తిలించిన ప్యాసింజర్ విమానం వివరాలలో కొన్ని రష్యా మొన్న బయటపెట్టింది.

సంవత్సరంనుంచి ఈ ఎయిర్ బస్ డిజైనులు తయారవుతున్నాయి.

300 మంది నుంచి 500 మంది ప్రయాణీకులవరకు గంటకు 5500 కిలోమీటర్ల వేగంతో ఎక్కువ ఇంధనం నింపుకొనవలసిన అవసరం లేకుండా ఈ విమానం ప్రయాణం చేస్తుంది.

ఇది ఇల్యూషిన్-86 రకం విమానం,

'ఒకే వ్యక్తి రెండు పదవులలో వుండకూడదు'

ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ యాదవ్ స్పష్టీకరణ

తిరువనంతపురం, మే 8— జమ్మూ-కాశ్మీర్ పి.సి.సి. అధ్యక్ష పదవికి పేరు సూచించవలసిందిగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ మీర్ ఖాసిమ్‌ను సెలిబోను ద్వారా కోరానని ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్ నిన్న ఇక్కడ చెప్పారు. ఒక వ్యక్తికి ఒక పదవిమించి ఉండకూడదన్న నిబంధన ప్రకారం శ్రీ ఖాసిమ్ పి.సి.సి. అధ్యక్షుడుగా కొనసాగకూడదని శ్రీ యాదవ్ అన్నారు.

వచ్చే 12, 13 తేదీలలో శ్రీ ఖాసిమ్ ఢిల్లీ వచ్చినప్పుడు తన నూతన చేయవచ్చునని శ్రీ యాదవ్ చెప్పారు.

పశ్చిమబెంగాల్ పి.సి.సి. ప్రధాన కార్యదర్శిగా కొనసాగడం చూచుకొంటే శ్రీ ప్రియరంజన్ దాస్‌మున్సీ ప్లానింగ్ మంత్రిత్వశాఖ పదులుకోవాలని శ్రీ యాదవ్ తెలియజేశారు.

ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శిగా ఆ పదవిని తాను భారంగా అనుకుంటే ఆ పదవినైనను తాను భారంగా అనుకుంటే ఆ పదవినైనను తాను భారంగా అనుకుంటే ఆ పదవినైనను